


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 26 ఫిబ్రవరి 2026

పేజీలు 16


# నేడు శ్రీలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన



శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి విగ్రహాలకు అభిషేకాలు నిర్వహిస్తున్న వేద పండితులు

## పట్టణంలోని (డ్రైవర్స్ కాలనీ) శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవాలయంలో కొనసాగుతున్న పూజలు, హోమాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్**

**పట్టణములోని డ్రైవర్స్ కాలనీ (కనేకల్ క్రాస్) పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో కొత్తగా నిర్మితమైన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవాలయంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ దైవం శ్రీ లక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన దైవిక కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోక్షరణల నడుమ విశ్వ వసు నామ సంవత్సరం పాల్గుణ మాసం గురువారం సూర్యోదయానికి పూర్వం బ్రహ్మ ముహూర్తాన మకర లగ్నము నందు నిర్వహించనున్నారు.**

శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని రెండో రోజు బుధవారం వేద పండితులు, అర్చకులు విశిష్ట హోమాలు, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. ఉదయం 7.15 ని.లకు మంత్ర జపములు, శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి పారాయణం, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, శ్రీ లలితా సహస్రనామ పారాయణం, శ్రీ గాయత్రి దేవి సహస్రనామ జపములు వేడుకగా నిర్వహించారు. అనంతరం ఉదయం



దేవాలయంలో కొలువు దీరనున్న శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి మూలమూర్తులు

10గంటలకు మహా స్నపనము, శ్రీ లక్ష్మి వెంకటే శ్వర స్వామి హోమం, శ్రీ పవనా మ హోమం, తదుపరి మంగళ హారతి, భక్తులకు తీర్థప్రసాద వినియోగం కార్యక్రమాన్ని నిర్వహించారు.

04



## శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి సమీక్ష..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి తోపాటు జిల్లాకు చెందిన మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, ఎంపీతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు. ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసం లో మంగళవారం రాత్రి జరిగిన శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ఎస్పీ లకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పండ్ల తోటల అభివృద్ధికి, పరిశ్రమలతో పాటు ఐటీ రంగా అభివృద్ధికి ఎంతో అనుకూలమైన ప్రాంతం అన్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరుకు అత్యంత సమీపంలో శ్రీ సత్యసాయి జిల్లా ఉండడంవల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతం వాణిజ్య కేంద్రంగా తయారవుతుందని తెలిపారు. జిల్లాలోని పెనుగొండ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయికి చెందిన కియా లాంటి కార్ల పరిశ్రమ రాకతో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

మిగతా 3లో



## శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో

# ఎటువంటి లోపాలు ఉండకూడదు..

**శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే లక్షలాది మంది భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి లోపాలు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎం. శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ అధికారులకు ఆదేశించారు.**

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.. ఎమ్మెల్యే కందికుంట
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి... జిల్లా కలెక్టర్
- బ్రహ్మోత్సవం వేడుకలకు పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లు... జిల్లా ఎస్పీ కుమార్
- క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలన.. అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ : లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 27 నుంచి మార్చి 13 వరకు పక్షం రోజుల పాటు అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బుధవారం జిల్లా కలెక్టర్ ఎం. శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీఎస్. సతీష్ కుమార్ లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌తో కలిసి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో క్షేత్రస్థాయిలో ఏర్పాట్ల పై అన్ని శాఖల అధికారులతో సమీక్షిం చారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు నుంచే కాక వివిధ రాష్ట్రాల

మిగతా 4లో



సూర్య

ప్రభుత్వ పాఠశాల బాలికలను టార్గెట్ చేసిన యువకుడు!!

# "పాపం పిల్లాడు" అంటూ వత్తాసు??

మైనర్ బాలికల వేధింపులపై రాజీ లేదు!!

- రికమండేషన్లు తెచ్చిన పెద్దమనుషులపై మండిపడ్డ వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు!!
- పోక్సో కేసు నమోదు? యువకుడి అరెస్ట్,
- సూర్య ఎఫెక్ట్..
- పూర్తిస్థాయి విచారణ ప్రారంభం

అనంతపురం, క్రైమ్ మేజర్ న్యూస్

"పాపం పిల్లాడు... వదిలేయండి సార్... బంగారు భవిష్యత్తు నాశనం అవుతుంది" అంటూ మైనర్ బాలికలను మోసం చేసి వేధించిన యువకుడికి వత్తాసుగా రికమండేషన్లు తెచ్చిన పెద్దమనుషులపై

మిగతా 2లో




## అమ్మవారి దేవాలయానికి మైక్‌సెట్ వితరణ



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : అమ్మవారి దేవాలయానికి మైక సెట్ అందించి తన భక్తిని చాటుకున్నాడు మంజుల వెంకటేష్. పులిగుట్టపల్లి పెద్ద తండా గ్రామంలో ఈనెల 27, 28 వ తేదీలలో గ్రామ దేవత అమ్మవారి దేవాలయం విగ్రహ ప్రతిష్ట జరుగుతుంది. ఈసందర్భంగా ఆ నలుగురు సేవాసమితి అధ్యక్షులు మంజుల వెంకటేష్‌కు గ్రామ ప్రజలు మరియు పెద్దలు మా గ్రామ దేవాలయం కు మైక్ సెట్ అవసరం మీరు సహాయం చేయాలని అడిగిన వెంటనే రూ.25 వేల రూపాయలు పెట్టి అమ్మవారి దేవాలయం కు గ్రామానికి వెళ్లి గ్రామ ప్రజలు, గ్రామ పెద్దల సమక్షంలో మైక్ అందజేశారు. అందుకు ఆయనకు ఆ గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, గ్రామ ప్రజలు పెద్దలు సోమ్లా నాయక్, రత్తు నాయక్, గోవింద నాయక్, ఎం.వెంకటేష్ నాయక్, ముని నాయక్, శ్రీనివాస నాయక్, లక్ష్మానాయక్, చిన్న స్వామి నాయక్, గోపాల్ నాయక్, తదితర గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన గుమ్మగట్ట వైఎస్ఆర్సిపి నాయకులు..



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలంలోని వైకాపా నాయకులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కడప జిల్లాలోని పులివెందుల నందిపల్లి మండలంలో ఘనంగా సన్మానించి నియోజకవర్గంలో వైయస్ఆర్సీపీ ఎదుర్కొంటున్న సమస్యలను మాజీ సీఎంతో చర్చించారు. మర్యాదపూర్వకం కలయికలో గుమ్మగట్ట మండలం క్లాస్ 1 కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ రెడ్డి, ఆధ్వర్యంలో కలిసిన నాయకులు బేలోడు కోట్ల ఉమేష్ రెడ్డి, రామాంజనే యులు, బానే పల్లి స్వామి, జయరాం రెడ్డి, గుండ్లపల్లి ఆంజనేయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పయ్యావుల శ్రీనివాసులు చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..



కూడేరు మేజర్ న్యూస్ : పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మీనుగా వినయ్ అనే అబ్బాయి ప్రమాదముశాతు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల కాగా ప్రైవేట్ ఆస్పత్రి యందు చికిత్స పొంది న నాగిరెడ్డిపల్లి గ్రామ నివాసి మీనుగా వినయ్ కు తెదేపానేత పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ బుధవారం అనంతపురంలోని ఆయన స్వగృహం నందు 40000. నలబై వేల రూపాయిలు చెక్ పయ్యావుల శ్రీనివాసులు అన్న చేతుల మీదగా అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కూడేరు మండల ప్రధాన కార్యదర్శి గుండా శివయ్య, ఓబులేసు, హరి నాగిరెడ్డిపల్లి అంబేద్కర్ కాలనీ నాయకులు హరి, రవి, వేణు, రాజశేఖర్ పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అభయాంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవం.



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :మండల కేంద్రమైన పెద్దవడు గూరు లో పెద్దమ్మ గుడి ప్రక్కన నూతనంగా నిర్మించిన అభయ ఆంజనేయ స్వామి ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమం బుధవారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మొదటి రోజు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మూడు రోజులపాటు కొనసాగుతుందని శుక్రవారం ఉదయం మూలవిరాట్ ప్రతిష్ట మరియు ధ్వజ శిఖర ప్రతిష్ట అనంతరం అన్నప్రసాద తరణ కార్యక్రమంతో శుక్రవారం ఏకాదశి రోజు పూర్తి అవుతుందని బ్రహ్మశ్రీ భరద్వాజ స్వామి గారు మరియు బహు ప్రతిష్టాచార్యులైన రవి స్వామి గారు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని దీక్ష స్వీకరించి స్వామి వారి కృపా కటాక్షములు పొందాలని తెలియజేశారు. దేవాలయ అభివృద్ధికి ఎవరైనా సహాయం చేయదలుచుకున్నావు భక్తులు :8341054681 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.





## అనంతపురం పట్టణంలో పాల విక్రయ కేంద్రాలపై విజిలెన్స్ తనిఖీలు.

అనంతపురం క్రైమ్/ ప్రతినిధి మేజర్ న్యూస్ : అనంతపురం పట్టణంలో విడిగా విక్రయిస్తున్న పాల నాణ్యతపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించారు. నిన్నటి దినం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వైబీపీటీఏ ప్రసాద్ ఆదేశాల మేరకు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆహార తనిఖీ అధికారులు




మూడు బృందాలుగా ఏర్పడి సంయు క్తంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా అనంతపురం పట్టణంలో ఐదు చోట్ల పాల విక్రయ కేంద్రాలను పరిశీలించి పది పాల నమూనాలను సేకరించారు. సేకరించిన నమూనాలను తదుపరి నాణ్యత మరియు కల్తీ నిర్ధారణ కోసం హైదరాబాద్‌లోని ఆహార పరీక్షా కేంద్రానికి పంపించారు. పరీక్షా నివేదిక వచ్చిన అనంతరం పాలలో కల్తీ లేదా నాణ్యత లోపాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. నాణ్యత లేని పాలు లేదా కల్తీ పాల ఉత్పత్తులను విక్రయించే వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో కే. శ్రీనివాస్, ఎస్. జమాల్ బాష, జే. వాసు ప్రకాష్, హిమశైల, రాజశేఖర్, సురేష్ కుమార్, నరేంద్ర భూపతి, కే. దేవరాజు, తస్లీమా తదితర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.






## శింగనమల మండల సర్వసభ్య సమావేశం వాయిదా

### కోరం లేకుండానే సమావేశం నిర్వహించడంపై మండిపడిన ఎంపీటీసీ రఘునాథరెడ్డి

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల సర్వసభ్య సమావేశం గురువారం రోజుకు వాయిదా పడింది.సాధారణ మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలియజే యడం జరిగింది.అయితే 11:40 కి సమావేశంను ప్రారంభించారు.ఈ సమావేశంనకు ఎంపీపీ యోగేశ్వరి,ఎంపీడీఓ భాస్కర్ ,తహశీల్దార్ శేషారెడ్డి, ఏఓ అన్వేష్ కుమార్ ,ఏపీఓ భాగ్యలక్ష్మి, ఉద్యానశాఖ అధికారి శైలజా,డిప్యూటీ ఎంపీడీఓలు విజయ్ కుమార్ ,అక్బర్ ,పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ ,రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ యం.ఆదినారాయణ, సింగిల్ విండో ఛైర్మేన్ గుర్రం లక్ష్మినారాయణ,టిడిపి మండల కన్వీనర్ మారుతీ నాయుడు, వివిధశాఖల అధికారులు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు హాజరయ్యారు. సర్వసభ్య సమావేశంనకు కోరం లేకుండానే ఎలా నిర్వహిస్తారని ఉల్లికల్లు ఎంపీటీసీ రఘునాథ రెడ్డి అధికారులను నిలదీయడం జరిగింది. గతంలో కూడా మండల సర్వసభ్య సమావేశాలు కూడా ఇలాగే నిర్వహించారని మండిపడ్డారు.కనీసం 5మంది ఎంపీటీసీ సభ్యులు కూడా లేకుండానే సమావేశాలు నిర్వహించడం ఎమిటని ప్రశ్నించారు.దీంతో సమావేశం రేపటికి వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించడం జరిగింది.

## "పాపం పిల్లాడు" అంటూ వత్తాసు??

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మైనర్ బాలికలను లక్ష్యంగా చేసుకుని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులను ఎరగావేసి, వారికి చిన్న చిన్న మొబైల్ ఫోన్లను కానుకలుగా ఇచ్చి చనువుగా మారి, తరువాత స్నేహం పేరుతో వేధింపులకు పాల్పడుతున్న యువకుడిపై వన్ టౌన్ పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. సదరు యువకుడు ఖరీదైన స్మార్ట్ ఫోన్లు కాకుండా, చిన్న చిన్న మొబైల్ ఫోన్లను ఎర్రగా వేసి చూపిస్తూ బాలికలను ఆకర్షించేవాడని, వారితో పరిచయాలు పెంచుకుని అనుచితంగా వ్యవహరించేవాడని పోలీసుల విచారణలో తేలింది. ఈ వ్యవహారాన్ని ప్రతిరోజూ పరపాటుగా మార్చుకుని, పలువురు బాలికలను వేధించినట్లు సమాచారం. ఈ యువకుడికి గతంలోనే రెండు సార్లు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ, అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో, తాజాగా బాలికల ఫిర్యాదుల మేరకు కఠిన చర్యలకు పోలీసులు సిద్ధమయ్యారు. యువకుడిని అదుపులోకి తీసుకుని, పూర్తిస్థాయిలో విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసు విషయంలో "ఏ పిల్లాడైనా తప్పు చేస్తే వదిలేయాలి" అంటూ రికమండేషన్లు తీసుకొచ్చిన కొందరు పెద్దమనుషులపై వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. "చిన్నారుల జోలికి వస్తే ఎంతటివారైనా సరే, ఎంతటి రికమండేషన్ వచ్చినా సరే, చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. మైనర్ బాలికల భద్రతే లక్ష్యంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని, ఇలాంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని వన్ టౌన్ పోలీసులు స్పష్టం చేశారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎంపీడీవో

### కొంతమంది అధికారులకు నోటీస్ జారీ



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక ప్రణాళిక అని ఈ సర్వేలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పు అని రాయదుర్గం ఎంపిడిఓ కొండన్న తెలిపారు ఈ సర్వే డిసెంబర్ 2025న రాష్ట్ర ప్రభుత్వం పెట్టిందని అయితే జనవరి 26 నుండి వేగవంతం పెంచిందని రాయదుర్గం మండల పరిధిలో 19 గ్రామపంచాయతీలో ఉన్నాయని అందులో 16 గ్రామపంచాయతీ లు 80% పూర్తయిందని మూడు గ్రామపంచాయతీలో అనగా టీ వీరాపురం 74 ఉదయభాను వద్రవన్నూరు మూడు గ్రామపంచాయతీలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల అక్కడ వేగవంతం కాలేదని వారిపై ప్రభుత్వపరంగా నోటీసులు జారీ చేసినామని అయినా వారిలో చలనం రావడంలేదని ఎంపీడీవో మండిపడ్డారు నిర్లక్ష్యం వహించిన వీఆర్వోలు విష్ణువర్ధన్ రెడ్డి వీఆర్వో వేపరాల సుందర్ రాజు విఆర్ఓ టీ వీరాపురం వెంకట్రావు వీఆర్వో వద్రవన్నూరు నిర్లక్ష్యం వహించిన సర్వేయర్లు శ్రీధర్ రెడ్డి 74 ఉడే గోళం బ్రహ్మానంద బీన్ హళ్లి విశ్వనాథ సర్వేయార్ జుంజురాంపల్లి కె ఆంజనేయులు సర్వేయర్ టి వీరాపురం వి అనిత సర్వేయర్ వేపరాల నిర్లక్ష్యం వహించిన విద్యుత్ శాఖ అధికారులు బి అనిత 74 ఉదేగోళం త్రినాథ్ నాయక్ లైన్మెన్ బానే పల్లి అమరేష్ లైన్మెన్ డి కొండాపురం వెంకటేశులు లైన్మెన్ టీ వీరాపురం వీరు తమ రుత్తి పట్ల నిర్లక్ష్యం వహించినందున వీరందరికీ నోటీసులు జారీచేసినమని ఇప్పటికైనా వృత్తిపట్ల ప్రమాణికత పెంచి పనిచేయాలని లేనివాడలా ప్రభుత్వం అమలు చేశా చర్యలకు గురికావాల్సి ఉంటుందని ఎంపీడీవో హెచ్చరించారు

## ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి - ఏవో జగదీష్



కనేకల్లు, మేజర్ న్యూస్ : రైతుల సంక్షేమం కోసం రబీలో రైతులు సాగు చేసినటువంటి పప్పు సెనగ పంటను ప్రభుత్వం వారు రైతులు నుండి ఏపీ మార్కుఫెడ్ వారి ద్వారా పప్పు సెనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు క్వింటల్ ధర రూ.5875లకు కొనుగోలు చేయనున్నారన్నారు. కావున శనగ సాగు చేసి ఈ పంట నమోదు ఉన్నటు వంటి రైతులు తమ తమ రైతు సేవా కేంద్రాలలో ఆర్ ఎస్ కె సీఎం ఏ ఐ డి సిబ్బందిని సంప్రదించి ఆ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రైతులు అందరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరుకుంటున్నాము. అదేవిధంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి రైతుకు కూడా ఫార్మర్ ఐడి 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్యా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతున్నదని, ప్రభుత్వం నుండి రావలసినటువంటి వివిధ పథకాలు అయిన పంటల భీమా మరియు ఇతర వ్యవసాయ పథకాలు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ ఆర్థిక సహాయం, ఇతర పథకాలు లబ్ధి పొందడానికి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి తప్పనిసరి అన్నారు. ఈ నెల 28వరకు కూడా రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ జరుగుతుందని ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రతి రైతు నమోదు చేసుకోవాలని దాని కోసం రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు మరియు ఆధార్ కు అనుసంధానమైన మొబైల్ నెంబర్ తో మీ సమీప రైతు సేవ కేంద్రాలను సంప్రదించి రైతులు రైతు ఐడి నమోదు చేసుకునేలా రైతులు సహకరించాలని రైతులకు వ్యవసాయ అధికారి జగదీష్ సూచించారు.




## వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వేలం, కర్ణాటక మద్యం, నాటు సారా ధ్వంసం

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: అనంతపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్,బి. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, డి టి ఎఫ్ ప్రొహిబిషన్ ఌ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జయనాథ్ రెడ్డి , డి. సోమశేఖర్ ప్రొహిబిషన్ ఌ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కళ్యాణదుర్గం ప్రొహిబిషన్ ఌ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 9 వాహనాలు వేలం వేయగా ప్రభుత్వ నిర్ణయించిన ధర 100000/- కు జి ఎస్ టి 20970/- తో కలిపి 1,37,470-00 రూపాయిల ఆదాయం కలిగినది. అలాగే ఎక్సైజ్ నేరాలలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన 26 కేసులలోని కర్ణాటక మద్యము 200.25లీ టర్లు , 10 కేసులలో ఆంధ్ర మద్యము 19.33 లీటర్లు అలాగే 8 కేసులలో నాటు సారా 52.56 లీటర్లు ను ద్వంసము చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### మంచానికే పరిమితం అయ్యే వ్యక్తిని

## పునర్జన్మ ప్రసాదించారు

**ఉచితంగా ఆపరేషన్ చేసి నడిపించారు**

**ప్రభుత్వ ఆర్థోవిభాగం వైద్యుల ప్రయోగం విజయవంతం**

**డాక్టర్ ఆత్మారామ్ డాక్టర్ సతీష్ డాక్టర్ మొహమ్మద్ గౌస్‌ల కృషి**





**అనంతపురం, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదం అతని జీవితం అర్థాంతరంగా ముగిస్తుంది అనుకుంటే నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆర్థోవిభాగం వైద్యులు పునర్జన్మను ప్రసాదించారు. అరుదైన శస్త్ర చికిత్సను చేసిన అనంతరం రోగికి కేవలం మంచానికే పరిమితం అవుతాడు అనుకుంటే ఏకంగా నడిపించేందుకు వైద్యులు తీవ్ర ప్రయత్నాలు చేసి ఆరోగ్యంగా అతనికి పునర్జన్మను ప్రసాదించారు. ఈ అంశానికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని సెట్టూరు మండలం బసంపల్లి గ్రామానికి చెందిన వెంకటేశులు అనే వ్యక్తి ఈనెల 6వ తేదీన ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో అతని వెన్నెముక పూర్తిగా దెబ్బతింది. కనీసం కాలకృత్యాలు తీర్చుకునేందుకు కూడా వీలు లేకుండా మంచానికే పరిమితం అవుతాడని వారి కుటుంబ సభ్యులు భావించారు. ఇక అతని కి జీవితాంతం సేవలన్నీ మంచం మీదనే చేయాల్సి వస్తుందని అత్యంత బాధతో తమ విచారాన్ని వ్యక్తం చేశారు. దీంతో అతనిని ఈనెల ఏడవ తేదీన నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో చేర్చారు. దీంతో పరీక్షించిన వైద్యులు స్పైనల్ డీకంప్రెషన్ అయ్యిందని దీంతో అతనికి శస్త్ర చికిత్స అవసరమని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వారి సమ్మతంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆర్థోవిభాగానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆత్మారామ్, డాక్టర్ సతీష్, డాక్టర్ మొహమ్మద్ గౌస్ తోపాటు డాక్టర్ యువరాజ్ నేతృత్వంలో ఈ నెల 9వ తేదీన అరుదైన శస్త్ర చికిత్సను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉచితంగా అందించారు. దీనికి సంబంధించి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలంటే 7 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. కానీ ఎలాంటి రుసుము తీసుకోకుండా వైద్యులు వెంకటేశులకు వైద్యాన్ని అందించారు. దీంతో అతనిని ఈనెల 24వ తేదీ వరకు తమ పర్యవేక్షణలో ఉంచుకొని ప్రస్తుతం అతను వాకర్ సహాయంతో నడిచే స్థితికి చేరుకున్నాడు. మరి కొంత సమయం తర్వాత సులువుగా నడిచేందుకు అవకాశం ఉంటుందని వైద్యుల బృందం తెలియజేశారు. దీంతో వారి కుటుంబ సభ్యులు వైద్య బృందానికి ప్రత్యేకంగా తమ కృతజ్ఞత అభివందనాలు తెలియజేశారు. మంచానికే పరిమితం అవుతాడు అనుకుంటే నడిపించి పునర్జన్మను ప్రసాదించారన వైద్య బృందాన్ని వారి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞత అభివందనాలు తెలియజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆర్థో విభాగంలో ఉన్న వైద్యులు వైద్య బృందం అందించిన సేవల కారణంగా వెంకటేశులుకు పునర్జీవం లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఇలాంటి అరుదైన శాస్త్ర చికిత్సలను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని వారు తెలిపారు.

### వేరుశనగలో తెగుళ్ల నివారణపై

## రైతులకు అవగాహన




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కాటిగానికాలువ, కక్కలపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఏ.వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ రైతులు రబీ సీజన్ లో సాగు చేసిన వేరుశనగ పంటను వ్యవసాయ అధికారి పరిశీలించగా.. ప్రధానంగా వేరుకుళ్ళు, కాండం కుళ్ళు తెగులు సోకినట్లు గుర్తించారు. ఈ తెగుళ్ల నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 1% లేదా కార్బన్డిజం ం మాంకోజెబ్ 3 గ్రామ్స్ లేదా సుడోమోనస్ , బెల్లం నీటిలో ఒకరోజు ముందు నానబెట్టి మరుసటి రోజు మొక్కలు,నేల బాగా తడిచేటట్లు పిచికారి చేసుకోవాలి లేదా విత్తనం విత్తు సమయానికి ముందు పశువుల ఎరువు ట్రైకోడెర్మావిరిడిని కలిపి నీడలో గోనెసంచెలు కప్పి రోజు నీళ్ళతో తడుపుతూ ఉన్నట్లయితే తెల్లని శిలీంద్రం పెరిగిన ఎరువును దుక్కిలో నేలకు చల్లినట్లయితే నేల ద్వారా ఆశించే శిలీంద్రము అరికట్టవచ్చుననీ వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు. అనంతరం రైతులకు యూబారైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ యాప్ కూడా తమ సెల్ ఫోన్ లో ఇన్స్టాల్ చేసుకోవాలని తెలియజేసారు.ప్రతి రైతు సమీపంలోని గల రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల ప్రతి రైతుకు 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య ప్రతి రైతుకు కేటాయించడం జరుగుతుందని, ఆ నెంబర్ ఆధారంగా పీఎం కిసాన్ ఎరువులు, పురుగుమందులు, ఇతర సబ్సిడీలు మంజూరు అవుతాయని తెలిపారు. ప్రతి రైతు రబీ సీజన్ నందు సాగుచేసిన పంటను క్రాప్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు బి. మురళీకృష్ణ,యు.భాగ్యశ్రీ , సహాయకులు చంద్రకళ, రైతులు పాల్గొన్నారు.

## దోమలు బాబోయ్ దోమలు

**ఫాగింగ్ చేయని అధికారులు**

**రోగాలు ప్రబలే అవకాశం**



కనేకల్, మేజర్ న్యూస్: కనేకల్ మండల పరిధిలోని మాల్యం గ్రామంలో గత మూడు నెలలుగా దోమల బెడదల కారణంగా ప్రజలు అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు దోమల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమల అధిక పెరుగుదల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తదితర వ్యాధులు ప్రబలుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో చుట్టూ చెడు నీరు తేమ శాతం ఎక్కువగా ఉండడం, నిల్వ నీరు పేరుకుపోవడం వంటి కారణాలతో దోమలు రోజురోజుకు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేసినా సరైన స్పందన లభించలేదని ఆరోపిస్తున్నారు. కనీసం దోమల నివారణ కోసం మందుల పిచికారీ కూడా చేపట్టలేదని గ్రామస్తులు వాపోతున్నారు. దోమల బెడద వల్ల రాత్రివేళలు నిద్రలేక ఇబ్బందులు పడుతున్నామని, పిల్లల ఆరోగ్యం విషయంలో తీవ్ర ఆందోళన నెలకొన్నదని వారు పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి మాల్యం గ్రామంలో దోమల నివారణ చర్యలు చేపట్టి, మందుల పిచికారీ నిర్వహించి ప్రజలను వ్యాధుల నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఇ గా జితేంద్ర..

**యాజమాన్యం,పరిపాలనా ఫైళ్ళు అప్పగించాలని ఆదేశం...**

**జిత్తేంద్ర కుమార్ కు అదనపు బాధ్యతలు..**



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఇ గా జిత్తేంద్ర కుమార్ ను నియమిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న మంగాచార్యులు ఈనెలలో పదవి విరమణ చేస్తున్నారు. దీంతో ఆయన స్థానంలో ప్రస్తుతం గుంతకల్లులో సీనియర్ డిఇఎన్ హెచ్ఎం గా పనిచేస్తున్న జిత్తేంద్ర కుమార్ ను డీజిల్ షెడ్ నిర్వహణ అదనపు భాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా, మంగాచార్యులు తన వద్దగల రైల్వే యాజమాన్యాపు/పరిపాలనా సంబంధిత దస్త్రాలు (ఫైళ్ళను), ఆన్‌లైన్ పోర్టల్ల వినియోగదారు పేర్లు తదితర వివరాలను జితేంద్ర కుమార్ పేరిట బదలాయించాలని ఈసందర్భంగా ఆదేశించారు. డీజిల్ షెడ్ కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగేందుకు ఈచర్యలు చేపట్టినట్లు అధికారులు తమ ఉత్తర్వులలో పెర్కోన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి సమీక్ష..

(మొదటి పేజీ తరువాయి)

మరెన్నో అనుబంధ పరిశ్రమలు,ఇతర ఉత్పత్తి రంగ సంస్థలు ఈ ప్రాంతానికి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. మడకశిర లో డిఫెన్స్ అకాడమీ,పుట్టపర్తి ప్రాంతంలో రిలయన్స్ సోలార్ పరిశ్రమతో పాటు మరికొన్ని పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వచ్చాయన్నారు. పెనుగొండ లో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కియా కార్ల పరిశ్రమతో పాటు పర్యాటక రంగంగా పెనుగొండ ను తీర్చిదిద్దుతామన్నారు. హిందూపురం ను పారిశ్రామిక రంగంగా ,లేపాక్షిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. కదిరి నియోజకవర్గంలోని ఎన్ పి కుంట ప్రాంతంలో ఎన్టీపిసి భారీ సోలార్ ప్రాజెక్టు తోపాటు మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు, రాప్తాడు నియోజకవర్గంలో సోలార్ ప్రాజెక్టుతో పాటు మరిన్ని పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో చేనేత పరిశ్రమలతో పాటు ఇతర పరిశ్రమలు ఏర్పాటుకు అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా మంత్రులు సవితమ్మ,, ఎంపీ పార్థసారథి,జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,ఎస్పి సతీష్ కుమార్, ఎమ్మెల్యేలు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, కదిరి కందికుంట వెంకటప్రసాద్, మడకశిర ఎమ్మెస్ రాజు, రాప్తాడు పరిటాల సునీతలు పాల్గొన్నారు.

## జాతీయ మెంటరింగ్ మిషన్ మెంటర్‌గా నాగార్జున



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలోని జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి అమలు చేస్తున్న జాతీయ మెంటరింగ్ మిషన్ లో మెంటర్‌గా నాగార్జున కర్ణాటకం అధికారికంగా ఎంపికయ్యారు. జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా ప్రారంభించిన ఈ మిషన్ లక్ష్యం దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులకు అకాడెమిక్ మరియు వృత్తిపరమైన మార్గదర్శకత్వం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతిభావంతులైన విద్యావేత్తలను మెంటర్లుగా ఎంపిక చేసి, బోధన నాణ్యతను మెరుగుపరచడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ జాతీయ స్థాయి నియామకం విద్యా సేవలకు గౌరవప్రదమైన గుర్తింపుగా భావించబడుతోందని పేర్కొన్నారు.

## వైభవంగా ఎర్రిస్వామి ఉట్ల పరస



రాప్తాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో వెలసిన ఎర్రి స్వామి తాత ఉట్ల పరస అయ్యవారిపల్లి గ్రామ కాల్వ గొంచి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహించి బుధవారం ఉట్ల పరస ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయమే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాతి దూలం లాగుడు పోటీలను నిర్వహించారు. ఈ రాతి దూలం లాగుడు పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ. 30,000 రెండో బహుమతి రూ. 20,000 మూడవ బహుమతి రూ. 10,000 రూపాయలను గ్రామ పెద్దలు అందజేశారు. స్వామివారిని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ , తెదేపా నాయకులు ఉప్పర శ్రీనివాసులు, మహానంద రెడ్డి దర్శించుకుని తీర్థప్రసాదాలను అందుకున్నారు. ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి భక్తాదులు వేల సంఖ్యలో హాజరై స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.

## నేడు మధ్యాహ్నేశ్వర స్వామి ముత్యాల పల్లకి



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం మండలం 74 ఉదయ గోళం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ మధ్యాహ్నేశ్వర స్వామి ముత్యాల పల్లకిలో నేడు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు బసవరాజు జయన్న పేర్కొన్నారు స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం అనంతరం నేటి వరకు జన సందోహంలో సాగిన బ్రహ్మోత్సవాలు లో భాగంగా నిత్యాన్నదానం మరియు నిత్య పూజలు జరిగాయని నేటికీ ముత్యాల పల్లకి తో బ్రహ్మోత్సవాలు ముగిస్తున్నాయని ఈ పల్లకి కార్యక్రమానికి భక్తాదులందరూ హాజరై స్వామి వారి కృపా కటాక్షం పొందాలని వారు పేర్కొన్నారు.

## మున్సిపల్ స్కూల్ స్వీపర్లు వాచ్మెన్లకు..

### బకాయి 5 నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలి..



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురము నగరపాలక సంస్థ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు వాచ్ మెన్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపిన అనంతరం కమిషనర్ జస్వంత రావు కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ స్కూల్స్ లో స్వీపర్లు వాచ్ మెన్ గా దశాబ్దాల పాటు పనిచేస్తున్న పార్టైమ్ కంటెంజెంట్ వర్కర్లకు నాలుగు వేలు వేతనం ఇస్తున్నారన్నారు,వీరు ప్రతిరోజూ రెండు గంటలు పనిచేయాల్సి ఉండగా హెచెమ్ లు మాత్రం రోజంతా పనిచేయాలని లేదంటూ ఏదో ఒక సాకుతో తొలగిస్తామని బెదిరిస్తున్నారన్నారు. వేతనాలు బిల్లులు పెట్టే విషయంలో ఆ సెక్షన్ చూస్తున్న వారు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు,ఇప్పటికి ఐదు నెలల వేతనాలు బకాయి ఉందన్నారు కార్మికులు చెప్పులు అరిగేలా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు,ఇన్ని నెలలుగా వేతనాలు ఇవ్వకపోతే ఏ విధంగా కార్మికులు బతకాలో అధికారులు ఒకసారి ఆలోచించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న ఉద్యగులపై చర్యలు తీసుకోవాలన్నారు. బకాయి ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేణుగోపాల్, శివకృష్ణ, ఎర్రప్ప, స్కూల్ స్వీపర్లు వాచ్మెన్ల నాయకులు రఫీ, అసేన్, శివా, కుళ్ళాయప్ప, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ లక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన

*(మొదటి పేజీ తరువాయి)*



విగ్రహ ప్రతిష్టాపన హోమాలు నిర్వహిస్తున్న వేద పండితులు

తదనంతరం సాయంత్రం 6 గంటలకు క్షీర తర్పణము, శ్రీ మహాగణపతి, నవగ్రహ వాస్తు హోమములు, శ్రీ గాయత్రీ దేవి హోమము, ధాన్యాది, శయ్యాది, పుష్పాది వాసములు, మహా మంగళ హారతి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. నేడు (గురువారం) శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన, ప్రాణ ప్రతిష్ట, కల్యాణోత్సవం, బలిహరణ, పూర్ణాహుతి, మంత్రపుష్పం, మహా మంగళహారతి, మధ్యాహ్నం యావన్మంది భక్తులకు అన్నదాన వితరణ ఉండునని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి సహిత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన దైవిక కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

### శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో

# ఎటువంటి లోపాలు ఉండకూడదు

▸▸ మొదటి పేజీ తరువాయి

నుంచి పెద్ద ఎత్తున భక్తులు రానుండడంతో, భక్తులను దృష్టిలో ఉంచుకొని భద్రతా ఏర్పాట్లు,రాకపోకల నియంత్రణ, క్యూలైన్ వ్యవస్థ, బ్యారికేడింగ్, అత్యవసర మార్గాలు, పార్కింగ్ స్థలాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఎమ్మెల్యే తో కలిసి క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలతో పాటు రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, కదిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్రంలో ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఈ వేడుకలకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంతేకాకుండా స్వామివారి ఉత్సవాల సందర్భంగా కదిరి నియోజకవర్గం లో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి స్వామి వారి ఉత్సవాలు వీక్షించేలా ఏర్పాట్లను గావించాలని సూచించారు. అందరి సహకారంతో ఈ బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యే విధంగా చూడాలని ఎమ్మెల్యే తెలియజేశారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ స్వామి వారి బ్రహ్మోత్సవాలు 15 రోజుల పాటు జరుగుతున్న నేపథ్యంలో అందరి సహకారంతో ఉత్సవాలను ఎటువంటి లోపాలు లేకుండా విజయవంతం చేయాలని సూచించారు. ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి వస్తున్న భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ బ్రహ్మోత్సవాలు వేడుకలు విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్స వాలు ఎంతో పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకలకు పటిష్టమైన పోలీస్ భద్రతా ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆలయ



పరిసరాలు, గర్భగుడి క్యూలైన్లు, ఘాట్ ప్రాంతం, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, సీసీ కెమెరా పర్యవేక్షణ తదితర అంశాలను సమీక్షించారు. ఇతర శాఖలతో సమన్వయం చేస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు, స్పెషల్ పార్టీ ఫోర్స్, రోప్ పార్టీ, లా అండ్ ఆర్డర్ సిబ్బందితో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి నిరంతర నిఘా ఉంచుతున్నామని తెలిపారు. పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ ద్వారా మార్గదర్శకాలు, వైద్య శిబిరాలు, తాగునీటి సదుపాయం, సముచిత లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశిం చారు.వృద్ధులు, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేసి, భక్తుల నియంత్రణకు పటిష్ట బందోబస్తు కల్పిస్తున్నామని తెలిపారు. పోలీసు సూచనలను పాటిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ భరద్వాజ్, డి.ఎస్.పి శివ నారాయణ స్వామి, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఆలయ ఈవో వెండి దండి శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కేవీ నరసింహాచార్యులు, ఏవి పార్థసారథి ఆచార్యులు, సిఐలు డి.వి.నారాయణరెడ్డి, నిరంజన్ రెడ్డి, నాగేంద్ర , తహసీల్దార్ రెడ్డి శేఖర్, అన్ని శాఖల అధికారులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## దుమారం రేపుతున్న వ్యవహారం
# మెడికల్ కళాశాలలో అలజడి




**ఇద్దరు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లకు చార్జ్ మెమోలు**

**ఒకరు తెలంగాణ వారు కాగా మరొకరు ఉద్యోగంలో చేరేటప్పుడు కనీస అర్హత లేదు**

**దీనిపై స్పష్టత కోసం ఉన్నతాధికారుల మెమో**

**ఇలాంటివారు పెద్ద సంఖ్యలో ఉన్నారని ఆరోపణలు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉద్యోగుల నియామకాలలో జరిగిన అవకతవకల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో ఉద్యోగులలో పెద్ద ఎత్తున అలజడి మొదలైంది. ఈ అంశానికి సంబంధించి గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వం మెడికల్ కళాశాలకు చెందిన ఉన్నతాధికారి మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లుగా విధులు నిర్వహిస్తున్న ఇద్దరికీ చార్జ్ మెమోలను జారీ చేశారు. ఒకరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కాకుండా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా ఉన్న నేపథ్యంలో ఇక్కడ ఉద్యోగం ఎలా పొందారని దానికి సంబంధించిన నివేదికను అందించాలని సదరు మెమోలో ప్రశ్నించారు. దీనితో పాటుగా మరొకరు ఉద్యోగంలో చేరేట ప్పుడు కనీస విద్యార్హత లేకపోయినా ఉద్యోగం లో చేరిన అనంతరం సదరు విద్యార్హతకు సంబం ధించిన సర్టిఫికెట్ పొందడం అంతకు ముందే ఉద్యోగం సాధించడం ఎలా సాధ్యమైందని ప్రశ్నిం చారు. దీంతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉద్యోగుల నియామకాలలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని దీనికి గతంలో వ్యవహరించిన ఉన్నతాధికారుల మామూళ్ల వ్యవహారమే ప్రధాన కారణం అంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.

గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించి ఉద్యోగుల నియామకాలకు కనీసం ఆ విభాగానికి సంబంధించి కొంచమైనా అవగాహన లేని ఉద్యోగిని నియమించారు. ఆమెను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి కేటాయించి ఆమెకు ఎలాంటి అనుభవం విషయ అవగాహన లేదని తిరిగి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రెండు నెలలపాటు ప్రత్యేకంగా శిక్షణ అందించారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి ఉండదు ఆమెకు రెండు నెలల పాటు జీతం చెల్లించి శిక్షణ అందించిన దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉన్నతాధికారుల దౌర్భాగ్యానికి నిదర్శనం. మామూళ్ల మత్తులో ఉన్న అధికారులు ఇలాంటి వారికి ఉద్యోగాలను కల్పించారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.

సాధారణంగా ఉద్యోగం సాధించాలంటే తొలుత విద్యార్హత అనంతరం అనుభవం వంటి కనీస అర్హత ఉండాలి. కానీ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఇవన్నీ ఏమీ అవసరం లేకుండానే సదరు వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన ఉన్నతాధికారులు అవినీతి అక్రమాలతో కనీస అర్హత లేని వారికి ఉద్యోగాలను కల్పించారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో అన్ని వర్గాలకు సంబంధించి పెద్ద ఎత్తున ఆరోపణ లు వినిపిస్తున్నాయి. ఉద్యోగుల నియామకాలకు సంబంధించి జరిగిన అవగతవకలలో అందరూ ఉన్నతాధికారులు తిలాపాపం తల పిడికెడు అన్న చందంగా వ్యవహరిస్తూ మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టారని ఇందులో భారీ ఎత్తున ముడుపులు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉద్యోగులకు సంబంధించిన సమగ్ర దర్యాప్తు వారి అర్హత వారు ప్రస్తుతం పని చేస్తున్న విధానం వారికి ఉన్న విద్యార్హత తదితర అంశాలను నిశితంగా పరిశీలించాలని మరింత దొంగలు బయటపడే అవకాశం ఉందని పెద్ద ఎత్తున డిమాండ్ కొనసాగుతోంది. ఉన్నతాధికారులు ఈ విషయంపై మౌనం కూడా వహిస్తున్న నేపథ్యంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# గడ్డమీదపల్లిలో తాగునీటి కటకట

**మరమ్మతులకు గురైన పంచాయతీ బోరు**
**నీటికోసం వ్యవసాయ బోర్ల వద్ద**
**గ్రామస్తులు పడిగాపులు**
**పట్టించుకోని అధికారులు**



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓరువాయి పంచాయతీ గడ్డమీద పల్లిలో తాగునీటి సమస్య తీవ్రమైంది. గ్రామం లోని పంచాయతీ బోరు గత కొన్ని రోజుల క్రితం పాడై పోయింది. అప్పటి నుంచి గ్రామంలో తాగునీటి సరఫరా ఆగిపోయింది. దీంతో గ్రామస్తులు గ్రామం లోని వ్యవసాయ బోర్ల వద్ద నుండి నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. పంచాయతీ బోరు పాడై రోజులు గడుస్తున్నా పంచాయతీ అధికారులు బోర్ మోటారు మరమ్మతులు చేయించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం తో వ్యవసాయ బోర్ల వద్ద నుండి నీరు తెచ్చుకోవడానికి వృద్ధులు, మహిళలు తీవ్ర తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆ పంచాయతీ లో ఆ అధికారితీరు మొదటి నుంచి వివాదాస్పదం.. గ్రామ సచివాలయానికి వచ్చే ఆయా గ్రామాల ప్రజలను అమర్యాదగా మాట్లాడడంతో మొదలుకొని పంచాయతీలో పలు గ్రామాల్లో పంచాయతీ బోర్లకు సంబంధించిన పైప్ లైన్ లు పగిలి మంచి నీటితో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయని గ్రామస్తులు ఎన్ని సార్లు అధికారికి విన్నవించినా ఆ అధికారి మాత్రం తనకేమి సంబంధంలేనట్లుగా వ్యవహరి స్తున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందని గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు.




**11 గంటలైనా.. తిరక లేదు..**

ప్రభుత్వం నిబంధనల ప్రకారం 10:15 గంటలకు సచివాలయం ఉద్యోగులు తమ విధుల్లో ఉండాలి. అయితే... ఓరు వాయి పంచాయితీ లోని సచివాలయ ఉద్యోగులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. ప్రభుత్వ నిబంధనలు వారికి వర్తించనట్లు ఉదయం 11 గంటలైన కార్యా లయానికి వచ్చే తీరిక లేదు.. వచ్చినా సర్వే ల పేరుతో అరగంట సచివాలయంలో ఉండి ఎవరి దారిన వారు కార్యాలయం నుండి వెళ్ళిపోతారని ఇక గ్రామాల్లో నెల కొన్న సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారులు సచివాలయాన్ని తనిఖీ చేస్తే.. అధికారుల పనితీరు బయటపడుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మండలాధికారులు సైతం పట్టించుకోలేదన్న నెపంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తు న్నారు.

# సారూ!.. బల్బులు ఏర్పాటు చేయరూ..!!



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓరువాయి పంచాయతీ కుమ్మరవాండ్లపల్లి లో గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు వీధి లైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో వెలుగు లేని కారణంగా ఇంటి బయటకు వెళ్లాలంటే విష పురుగులు సంచరించుట వలన భయాందోళనలకు గురి అవుతున్నామని, అధికారులకు పలుమార్లు విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయమని విన్నవించుకున్న వారు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. చివరకు మేము కలిసి నాసిరకమైన విద్యుత్ స్తంభాన్ని నాటుకున్నామని, ప్రస్తుతం ఆ విద్యుత్ స్తంభం మొండి స్తంభంగా మారిందని గ్రామస్తులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ బల్బును ఏర్పాటు చేయాలని విన్నవించు కుంటున్నారు.

# క్రికెట్ బ్యాట్ పట్టిన ఎమ్మెల్యే పరిటాల సునీత..

**శాసనసభ్యుల క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత..**
**క్రికెట్, త్రోబాల్, టెన్నికాయిట్ ఆడిన ఎమ్మెల్యే సునీత.**



**రామగిరి మేజర్ న్యూస్:** నిత్యం రాజకీయాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా క్షేత్రంలో బిజీగా ఉండే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సరదాగా కాసేపు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన శాసన సభ్యుల క్రీడా పోటీల్లో ఆమె ఉత్సాహంగా పాల్గొన్నారు. పల్లా శ్రీనివాస్- సత్యకుమార్ యాదవ్ టీమ్స్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరగ్గా మంత్రి సత్య కుమార్ టీంలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ఓపెనర్లుగా మంత్రి సవిత, ఎమ్మెల్యే సునీత దిగారు. క్రికెట్ బ్యాట్ పట్టుకుని ఉత్సాహంగా ఆడుతూ సందడి చేశారు. త్రో బాల్ పోటీలు పరిటాల సునీత వర్సెస్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి టీమ్ ల మధ్య జరిగాయి. ఈ పోటీల్లో ఎమ్మెల్యే సునీత టీం గెలుపొందింది. టెన్నికాయిట్ పోటీలు ఎమ్మెల్యేలు సునీత, సింధూర మధ్య జరిగాయి. ఈ పోటీలో సింధూర గెలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజాప్రతినిధులంతా ఒకచోట ఇలా క్రీడా పోటీల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది అందరి మధ్య ఒక స్నేహపూర్వకమైన వాతావరణం ఉండటానికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

# బ్యాంకింగ్ ప్రగతిపై కలెక్టర్ సమీక్ష

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలోని బ్యాంకింగ్ ప్రగతిపై కలెక్టర్ శ్యాంప్రసాద్ సమీక్ష నిర్వహించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన త్రైమాసికం సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లాలోని బ్యాంకుల పనితీరు వివిధ రుణ పథకాల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో మొత్తం 235 బ్యాంకు శాఖలు పనిచేస్తుండగా, ఉమ్మడిగా రూ.11,565 కోట్ల డిపాజిట్లను, రూ.21,019 కోట్ల రుణాలను కలిగి ఉన్నాయన్నారు.పంట రుణాలు రూ.7,587 కోట్ల లక్ష్యానికి గాను 82% సాధనతో రూ.6,244 కోట్లను 3,84,727 మంది రైతులకు పంపిణీ చేశారన్నారు..వ్యవసాయ టర్మ్ లోన్లు రూ.2,600 కోట్ల లక్ష్యానికి గాను, 94.25% సాధనతో రూ.2,451 కోట్లను 86,796 మంది రైతులకు అందించారని, మొత్తంగా వ్యవసాయ రంగంలో 88% పురోగతితో 4,79,445 మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. ఎంఎస్ఎంఈ రంగం ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం రూ.1,144 కోట్లు (87.83% సాధన) మంజూరు చేశారని, ప్రాధాన్యత రంగ రుణాల కింద 87% లక్ష్యాన్ని చేరుకుంటూ రూ.10,501 కోట్లు పంపిణీ చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకులు కలిపి డిసెంబర్ 31, 2025 నాటికి నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువగా అంటే 103.50% సాధనతో మొత్తం రూ.14,541 కోట్ల రుణాలను పంపిణీ చేసి రికార్డు సృష్టించాయన్నారు.ఈ సమావేశంలో ఎల్.డి.ఎం జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# యజ్ఞంలా జనసేన సభ్యత్వం

**పండుగ వాతావరణంలో నిర్వహిస్తాం...**
**జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో..**
**నగర అధ్యక్షులు పొదిలి బాబురావు అధ్యక్షతన అనంతపురం**
**పార్లమెంట్ జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం**



**అనంతపురం మేజర్ న్యూస్ :** జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు.. సిద్ధాంతాలే.. ప్రచారంగా ప్రజల్లోకి వెళ్లామని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ పిలుపునిచ్చారు. జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు అధ్యక్షతన సోమవారం స్థానిక యాదవ కళ్యాణమండపంలో అనంతపురం పార్లమెంట్ జనసేన పార్టీ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జనసేన ఉద్యమి సభ్యత్వ సమన్వయకర్త పసుపులేటి హరిప్రసాద్, పిఏసి సభ్యులు చిలకం మధుసూదన్ రెడ్డి, ఒంగోలు అర్బన్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టి.సి.వరుణ్ మాట్లాడుతూ.. ఔత్సాహికులైన యువకులు మహిళలకు పార్టీ సభ్యత్వం ఇద్దామని, రాష్ట్రంలోనే అనంత పార్లమెంటును అగ్రగామిగా నిలిపేందుకు పండుగ వాతావరణంలో యజ్ఞంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిద్దామన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తిని అందుకుని.. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా సభ్యత్వ నమోదును జయప్రదం చేద్దామని, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ పిలుపునిచ్చారు. రెట్టింపు ఉత్సాహంతో అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, మండలాల అధ్యక్షులు, వీరమహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

**□ వైసీపీ నుంచి 50 మంది జనసేనలోకి చేరిక..**

సింగనమల నియోజకవర్గం ఇన్చార్జి సాకే మురళి ఆధ్వర్యంలో వెంకటాపురం వైసిపి మాజీ సర్పంచ్ తో పాటు 50 మంది వైసీపీ నాయకులు జనసేనలోకి చేరారు. వారికి సాదర స్వాగతం పలుకుతూ పార్టీ కండువాలు వేసి ఆంధ్రప్రదేశ్ హస్తకళ నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టి.సి.వరుణ్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిలు ఆహ్వానించారు.



# సమగ్ర భూ సర్వేతో రైతులకు లబ్ధి

**జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని సున్నంపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో జరుగుతున్న సమగ్ర భూ సర్వేను బుధవారం సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పరిశీలించారు. సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వే ద్వారా రైతులకు సంబంధించిన భూ సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. భూ సర్వే ద్వారా రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధికారులు సమన్వయంతో భూ సర్వే పనులను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు ,ఎవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# కొల్లాపురి అమ్మవారి జాతర మహోత్సవంలో జమ్మలబండ విందుకు హాజరైన పారిశ్రామికవేత్త చిత్తన్న

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం జమ్మలబండ పంచాయతీ నందు శ్రీ కొల్లాపురి అమ్మవారి జాతర మహోత్సవంలో అంగరంగ వైభవంగా జరిగిన జాతర మహోత్సవంలో జమ్మలబండలో విందులో హాజరైన పారిశ్రామికవేత్తలు చిత్తన్న పారిశ్రామికవేత్త నాగభూషణ్ వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి ఫీల్డ్ అసిస్టెంట్ రజిని శివన్న తదితరులు పాల్గొన్నారు.



## పయ్యావుల కుటుంబానికి రుణపడి ఉంటా

### ఉరవకొండ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ ప్యారం కేశవానంద



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా ఎంపిక చేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు రుణపడి ఉంటానని ప్యారం కేశవానంద అన్నారు. జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ స్వగృహంలో తెదేపా నాయకులు పయ్యావుల శ్రీనివాసులును పి.ఎ.సి.ఎస్ చైర్మన్ ప్యారం కేశవానంద బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ప్యారం కేశవానంద పయ్యావుల శ్రీనివాసులును శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్యారం కేశవానంద మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి చైర్మన్ బాధ్యత అప్పగించినందుకు తెదేపా కి రుణపడి ఉంటానని, మండలంలో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఎంపికకు తమ వంతు సహకారం అందించిన మండల తెదేపా నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు.

## అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు స్థలం పరిశీలన



**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మండలం అభివృద్ధి కార్యాలయ ఆవరణలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు స్థలాన్ని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ బుధవారం పరిశీలించారు. మండలంలో అగ్నిమాపక కేంద్రం అందుబాటులో లేక రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సందర్భాలు దృశ్య అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాలు ప్రజాప్రతినిధుల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో దాంతో జిల్లా ఉన్నతాధికారులు జేసి పరిశీలించి త్వరలోనే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం గుత్తి రెవిన్యూ లోని లచ్చానిపల్లి రోడ్డు హౌడ కు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుణ్యవతి, కమీషనర్ జబ్బర్ మీయా, హౌడ అధికారులు ఆర్ఐ హనుమాన్ ప్రసాద్, వీఆర్వో సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### రొప్పాల గ్రామస్తుల దాహార్తిని

## తీర్చిన మంత్రి సవిత



**రొద్దం, మేజర్ న్యూస్ :** మంత్రి సవిత చొరవతో రొప్పాల గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. మండల పరిధిలోని పెద్దమంతూరు పంచాయతీకి చెందిన రొప్పాల గ్రామంలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొనడంతో గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్తుల విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన మంత్రి సవిత వెంటనే స్పందించి రూ.9లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో పెన్నా నది నుంచి రొప్పాల గ్రామం వరకు వాటర్ లింక్ ద్వారా పైప్‌లైన్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా పనులు పూర్తి చేశారు. పనులు పూర్తయ్యాక మోటార్ బిగించి పరీక్షించగా పుష్కలంగా నీరు రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో ఎన్నో రోజులుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ అభివృద్ధికి కట్టుబడి ఉన్న మంత్రి సవిత సేవలను ఈ సందర్భంగా గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### పోలీసులకు ఫిర్యాదు చేశానని..

## అంతు చూస్తామని బెదిరిస్తున్నారు

- –నా తోటలోనీ మోటారు, పైపులు, విద్యుత్ తీగలు ఎత్తుకెళ్లారు
- – నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి.. నా జీవనాధారం దెబ్బతీశారు
- –బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- – న్యాయం చేయాలని జిల్లా ఎస్పీకి దళిత శ్రీనివాసులు ఫిర్యాదు





**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం తలుపూరు గ్రామంలో ఈనెల 15 మహాశివరాత్రి సందర్భంగా ఊరేగింపులో...గొడవ పడుతుంటే... పోలీసులకు ఫిర్యాదు చేశానని... కక్షగట్టి .. మంత్రి నాగరాజు అనే వ్యక్తి.. నీ అంతు చూస్తానని బెదిరించడని, న్యాయం చేయాలని ఆ గ్రామానికి చెందిన దళిత యువకుడు పెద్ద జింక శ్రీనివాసులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. బాధితుడు తనకు జరిగిన అన్యాయాన్ని బుధవారం విలేకరులతో వాపోయాడు. శివరాత్రి రోజు జరిగిన ఘటనలో .. నాపై పోలీసులకు ఫిర్యాదు చేస్తావా అని.. మంత్రి నాగరాజు.. కులం పేరుతో దూషించి.. రూ.10 లక్షలు ఖర్చయిన నీ అంతు చూస్తానని బెదిరించారని,ఆరోజు రాత్రి నా తోటలోని విద్యుత్ మోటారు, వైర్లు, పైపులు, తదితర సామాగ్రిని ఎత్తుకెళ్లడంతో.. నా తోటలోనే దానిమ్మ, జామ చెట్లు నీరు లేక ఎండిపోతున్నాయని,నా జీవనాధారాన్ని దెబ్బతీశారని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశాడు. అసలే నాకు ఆరోగ్యం బాగాలేదనీ, తలలో బ్లడ్ క్లాట్ కావడంతో... చికిత్స తీసుకుంటున్నానని, వైద్యులు ఒత్తిడికి తీసుకోవద్దని సూచించారని, ఇలాంటి పరిస్థితులలో మంత్రి నాగరాజు నుంచి బెదిరింపులతో ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించి చట్టపరమైన చర్యలు తీసుకుని.. న్యాయం చేయాలని దళిత శ్రీనివాసులు జిల్లా ఎస్పీని కోరుతున్నాడు.

## హెవీ డ్రైవింగ్ సర్టిఫికెట్లు పంపిణీ



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** ఎస్సి కార్పొరేషన్ – ఏపీఎస్ ఆర్టీసీ హిందూపురం డిపో సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. ఎస్సి కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో జిల్లాలోని 10 మంది నిరుద్యోగ యువతకు హిందూపురం ఆర్టీసీ డిపోలో హెవీ మోటార్ వాహనాల (Heavy Motor Vehicle) డ్రైవింగ్ లో ప్రత్యేక శిక్షణ కల్పించారు. ఈ శిక్షణ కోసం ప్రభుత్వం ఒక్కో అభ్యర్థికి రూ. 20,000/- ఖర్చు చేసి వారికి నైపుణ్యంతో కూడిన ఉపాధి అవకాశాన్ని కల్పించింది. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభ్యర్థులు ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. శిక్షణ పూర్తి చేసుకున్న 10 మందికి బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ ఈడీ కుముద, ఆర్టీసీ అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్సై



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని బొమ్మనహళ్లి ఎస్సై నబి రసూల్ బుధవారం పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు పలు సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హనుమంతు నాయక్, ఏఎస్ఐ హనుమంత రెడ్డి, కానిస్టేబుల్ లు శ్రీనివాస్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పేరూరు గురుకుల పాఠశాల

## విద్యార్థి అదృశ్యం..

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గురుకుల ఉపాధ్యాయులు..



**రామగిరి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలోని పేరూరు మహాత్మా జ్యోతిరావు పూలే బి.సి. వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో విషాదం చోటుచేసుకుంది. పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న భారత్ అనే ఓ విద్యార్థి అదృశ్యమయ్యాడు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థి అకస్మాత్తుగా కనిపించకుండా పోవడంతో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళనకు గురయ్యారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ విద్యార్థి జాడ లభించలేదు. ఈ క్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని రామగిరి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విద్యార్థి ఎక్కడికి వెళ్ళాడు? స్వచ్ఛందంగా వెళ్ళాడా లేదా మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. విద్యార్థి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని రామగిరి ఎస్సై ప్రదీప్ రాజు పేర్కొన్నారు.

## వికలాంగులకు వీల్ చైర్లు అందజేత..



**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటే స్వామి దాసు ఆర్థిక సహాయంతో హిందూపురం మున్సిపల్ పరిధిలోని కొట్నూరులో 25 మంది వికలాంగులకు ఉచితంగా వీల్ చైర్లు అందజేశారు,ఈ సందర్భంగా కొట్నూర్ గ్రామంలో గల ఓయాసిన్ బాప్టిస్ట్ చర్చి ఆవరణంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, బాలాజీ,పట్టణ టిడిపి అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్ హాజరై వికలాంగులకు వీల్ చైర్లు అందజేసి రాష్ట్ర టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామిదాస్ ను అభినందించారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలతో పాటు క్రిస్టియన్ వర్గాన్ని కూడా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు,ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలకు తోడు టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామి దాసు ఎంతో దృఢ సంకల్పంతో నడవలేని విలాంగులకు ఉచితంగా వీల్ చైర్స్ అందించి ప్రోత్సహించడం అభినందనీయ మన్నారు,రాష్ట్ర టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటెల స్వామిదాస్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కన్నా ప్రస్తుత కూటమి ప్రభుత్వం క్రిస్టియన్ వర్గాలకు అన్ని రకాలుగా చేదోడు వాదోడుగా ఉందన్నారు,సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎంతో దృఢ సంకల్పంతో క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సేవాస్ఫూర్తితో వికలాంగులకు వీల్ చైర్స్ అందించి ప్రోత్సహించడం జరిగిందన్నారు, సమాజంలో సకలాంగులతో పాటు వివిధ రకాల వికలాంగత్వంతో బాధపడుతున్న వారిని ప్రభుత్వం అన్ని విధాల వారిని ఆదరించి మనోధైర్యం నింపడం జరుగుతుందన్నారు, ప్రభుత్వానికి తోడు తమ వంతు సేవ చేయాలన్న ఉద్దేశంతో నడవలేని వికలాంగులకు వీల్ చైర్స్ అందించడం జరిగిందని అన్నారు, నడవలేని వికలాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేసి ప్రోత్సహించిన ఈటె స్వామి దాస్ కు ఘనంగా సన్మానించి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ జాన్ పాల్, టిడిపి నాయకులు, కొట్నూర్ నాగభూషణ, క్రిష్టప్ప, సురేష్, రామాంజి, శ్రీరాములు, రంగప్ప, రామకృష్ణ, మహేష్, సాయి,ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కందికుంట పరామర్శ

**నల్లచెరువు, మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని తెలుగుదేశం మండల తెలుగు యువత అధ్యక్షుడు గుత్తా ప్రసాద్ తండ్రి గుత్తా సుబ్రహ్మణ్యం నాయుడు (మణి ) ఇటీవల అనారోగ్యానికి గురై బెంగళూరు ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ బుధవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట సతీష్ నాయుడు, నాగరాజు, ప్రసాదు, అంజనప్ప, కావడి ప్రవీణ్ కుమార్, జక్కా లక్ష్మీ నారాయణ, వేణు, వర్ల భరత్, ఇంతి, అంజి తదితరులున్నారు.

## సేంద్రియ ధ్రువీకరణతో రైతుకు రెట్టింపు లాభం

### తనకల్లులో 7 మంది రైతుల పొలాల పరిశీలన
### అవశేషాల నియంత్రణపై జిల్లా అధికారి సూచనలు

**తనకల్లు, మేజర్ న్యూస్:** ఉత్తమ వ్యవసాయ యాజమాన్య పద్ధతుల అమలుకు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రీయ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థకు నమోదు చేసుకున్న తనకల్లు మండలానికి చెందిన 7మంది రైతుల పొలాలను ఏపీఎస్ఓసీసీఏ జిల్లా అధికారి వెంకటేష్ పరిశీలించారు. పంటల స్థితిగతులను పరిశీలిస్తూ రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా రసాయనఎరువులు, పురుగు మందులను నిపుణుల సిఫారసుల మేరకు మాత్రమే వినియోగించాలని సూచించారు. అధిక మోతాదులో వాడితే పంట ఉత్పత్తుల్లో పురుగుమందుల అవశేషాలు మిగిలి మానవ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు. సేంద్రీయ ఉత్పత్తుల ధ్రువీకరణ ప్రాముఖ్యతను వివరించి, ధ్రువీకరణ పొందిన పంటలకు మార్కెట్లో అధికధర లభించే అవకాశ ముందని తెలిపారు. రైతులు నాణ్యతను పెంచడంపై దృష్టి పెట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, భారతి జానజాగృతి సంస్థ సిబ్బంది గరుడప్ప, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆగిపోయిన స్వర్ణ గ్రామ సచివాలయ నిర్మాణాలను పూర్తి చేయండి

### అరకొర నిధులతో అసంపూర్తిగా ఆగిపోయిన భవన నిర్మాణాలు

**నల్లమాడ, మేజర్ న్యూస్** : మండలంలో పలు గ్రామాల్లో అప్పటి వైసిపి ప్రభుత్వ హయాంలో గ్రామ సచివాలయ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేసి అసంపూర్తిగా నిలిపివేయడంతో ప్రస్తుతం గ్రామ స్వర్ణ సచివాలయాలను ప్రజలకు,అధికారులకు పాలన సాగించేందుకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం పక్కన ఏర్పాటుచేసిన సచివాలయాన్ని, అదే విధంగా నల్లమాడ పంచాయతీలోని బడవాండ్లపల్లి వద్ద ఏర్పాటు చేసిన సచివాలయ భవనాలు పూర్తి కాకపోవడంతో నిరుపయోగంగా మారాయి. అప్పట్లో కాంట్రాక్టర్లు మంజూరైన నిధులు వరకు నిర్మాణం చేపట్టి తదనంతరం వాటిని వదిలి వేయడంతో ఆ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ భవనాలు పూర్తి అయితే అధికారులకు పాలన సాగించడానికి అనువుగా ఉండడమే కాకుండా ప్రజలకు కూడా నిత్యం అధికారులు అందుబాటులో ఉండే విధంగా ఉండడం జరుగుతుంది.



సచివాలయ భవన నిర్మాణాలకు పూర్తి చేయడానికి సుమారు రూ.15 లక్షల నుంచి 20 లక్షల వరకు నిధులు మంజూరు అవసరమవుతాయని నల్లమాడ -2,నల్లమాడ-3 వేళ్ళ మద్ది బిల్డింగ్ స్లాబ్ నిర్మాణం వరకు, కురు మాల స్లాబ్ నిర్మాణం వరకు, దొన్నికోట సచివాలయం పునాదుల లోనే నిర్మాణాలు ఉన్నాయి. నల్లమాడ-2 లో 15 లక్షల లోపు నిధులు మంజూరు అయితే నిర్మాణం పూర్తయిపోలన సాగించడానికి సిద్ధమవుతుంది. ఇందులో గ్రానైట్, విద్యుత్ సౌకర్యం అందుబాటులో ఉన్నాయి. అయితే కొంతమంది ఆకతా యిల చేష్టల వలన సచివాలయంలో గోడలకు లాగిన విద్యుత్ వైర్లను పరికరాలను ధ్వంసం చేశారు. ఇందులో ఇనుప వాకిళ్లు ఏర్పాటుచేసిన వాటిని బిగించకపోవడం చేత మూలనపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సచివాలయాలు నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి చర్యలు చేపట్టాలని మండల ప్రజానీకం సూచిస్తున్నారు. అదేవిధంగా ఈ భవనాల నిర్మాణాల పూర్తి కావడానికి నిధులు మంజూరు చేయడానికి పుట్టపర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పంచాయతీరాజ్ శాఖ మాత్యులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ద్వారా నిధుల మంజూరుకు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కరపత్రాల ఆవిష్కరణ

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్** : మండల కేంద్రానికి సమీపాన ఎం. కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానం ఆవరణలో శివాలయం వద్ద పార్వతి దేవి, నాగదేవత అమ్మవారి విగ్రహ ప్రతిష్ట శుభకార్యం కరపత్రాలను వ్యవసాయ సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ వై.లక్ష్మిరెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎం.కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి మంజుల,గిరి దంపతుల సహాయ సహకారాలతో నాగదేవత విగ్రహాలు అందించగా, శివాలయం నిర్మాణ దాత మహమ్మద్ రఫీ అందించిన శ్రీ పార్వతీ దేవి అమ్మవారి విగ్రహాలను మార్చి 6వ తేదీ శుక్రవారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ పార్వతీదేవి,నాగదేవతల విగ్రహ ప్రతిష్ట శుభకార్యంలో భక్తులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రవళిక,సూపర్వైజర్ బ్రహ్మాచారి,సీఈఓలు రామ్మోహన్,రామాంజినేయులు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టైలర్ నిజాం వలి,ఆలయ సేవకులు హెల్పర్ రవి,బ్యాంక్ శీను, ఎబివిపి వాసుదేవ, ఓబిగ సుధాకర్, రఫీ, రంగారెడ్డి,గిరి, సొసైటీ సిబ్బంది ఎర్ర దొడ్డప్ప, శిల్ప ,రమేష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమాడ వీధులను పరిశీలించిన అధికారులు

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్స వాలు ఈనెల 27 నుంచి మార్చి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ప్రతిరోజు రాత్రి స్వామివారు ఒక్కో అలంకరణలో తిరుమాడ వీధుల్లో విహరిస్తారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం సాయంత్రం కదిరి పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, ఇతర అధికారులు పరిశీలించారు. స్వామివారి ఉత్సవాలు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తిరువీధుల్లో అడ్డంకులు లేకుండా తీసుకొని చర్యలలో భాగంగా పరిశీలించాలి. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బాబ్జాన్, భువనేశ్వరి, ధనుంజయ, కౌన్సిలర్ బాబయ్య, ఆలయ అధికారులు, మున్సిపల్ శానిటేషన్ అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



## మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తన పోక్సో కేసులో నిందితుడికి 4 ఏళ్ల జైలు శిక్ష

**శింగనమల,మేజర్ న్యూస్** : అనంతపురం జిల్లా శింగనమల మండలం చిన్నమట్లగొంది గ్రామానికి చెందిన ముత్యాల సంపత్ (29) ఓ మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన కేసులో గౌరవ ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం 4 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 4వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. అదేవిధంగా బాధితురాలికి రూ.50వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.వివరాలోకి వెళితే 2020 జూన్ 1 తేదీ ఉదయం సుమారు 8 గంటల సమయంలోముత్యాల సంపత్ ఓ 15 సంవత్సరాల మైనర్ బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండగా నీళు అడగడం పేరుతో ఇంట్లోకి ప్రవేశించాడు.బాలిక నీళ్లు తీసుకురావడానికి లోపలికి వెళ్లిన సమయంలో నిందితుడు తలుపులు మూసి, గడియ పెట్టి ఆమెపై అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక అరవడానికి ప్రయత్నించగా, నోరు మూసి చంపుతానని బెదిరించాడు. అనంతరం బాలిక అతని నుండి తప్పించుకుని బయటకు వచ్చి జరిగిన విషయాన్ని తన



పిన్నమ్మకు తెలిపింది.వారి తల్లిదండ్రులు కూలి పనుల నుండి ఇంటికి చేరుకున్న తర్వాత అదే రోజు శింగనమల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు శింగనమల పీయస్ లో సీఆర్ నెంబర్ 137/2020,యూ/ఎస్ 354(ఎ), 506 ఐపిసి మరియు సెక్షన్ 7 ఆర్ /డబ్ల్యు 8 ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.అప్పటి ఎస్ హెచ్ఓ రాంభూపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం ఎస్ హెచ్ఓ మస్తాన్ ఫోక్సో ప్రత్యేక సెషన్స్ న్యాయస్థానం అనంతపురంలో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టు తీర్పు...అనంతపురం జిల్లా ఫోక్సో కోర్టు న్యాయమూర్తి చిన్న బాబు ఈ కేసులో మొత్తం 7 మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు కావడంతో 25.02.2026 న నిందితుడికి 4 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.4,000 జరిమానా విధించారు. అదనంగా బాధితురాలికి రూ.50,000 పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.ఈ కేసును స్పెషల్ పి.పి ఎస్. లక్ష్మీనారాయణ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. పోలీసు అధికారుల కృషి...అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, కోర్టు మానిటరింగ్ సిస్టమ్ సీఐ ఎస్. విజయ భాస్కర్ గౌడ్ మరియు శింగనమల ఎస్ఐ విజయ కుమార్ పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ ఎం. శ్రీనివాసులు, కానిస్టేబుల్ బి. రామమోహన్,శింగనమల పీసీ సి. గంగాధర్ సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరు పరచి, నిందితుడికి శిక్ష పడేందుకు కృషి చేశారు. వీరిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## టీడీపీ నాయకుడి కుమార్తె వివాహానికి హాజరైన పరిటాల శ్రీరామ్...

**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని పేరూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వడ్డే శీను వడ్డే లక్ష్మీదేవి దంపతుల కుమార్తె వివాహం బుధవారం నసనకోట గ్రామ సమీపంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగింది. ఈ వివాహానికి ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. పరిటాల శ్రీరామ్ కు వడ్డే సుబ్బు, టిడిపి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పరిటాల శ్రీరామ్ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు పరంధామ యాదవ్ మారుతి ప్రసాద్ శ్రీధర్ నాయుడు చిత్రరంజన్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కింద పైలెట్ ప్రాజెక్టుగా బెలుగుప్ప హై స్కూల్



**అంగన్వాడి నుండి ఇంటర్ వరకు ఒకే చోట చదువు**

**విద్యార్థుల ప్రయాణానికి ప్రత్యేక బస్సులు, హాస్టల్ వసతి**

**ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపిన మండల టిడిపి నాయకులు**





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం, బెలుగుప్ప మండలాన్ని అభివృద్ధి కిప్రత్యేక చొరవ చూపిస్తున్నఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మండల టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ బెలుగుప్ప హైస్కూల్ ను స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ పేరుతో అనంతపురం జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా బెలుగుప్ప హైస్కూలను కలెక్టర్ ఆనంద్ ఎన్నుకోవడం జరిగిందని మండల టిడిపి నాయకులు తెలిపారు. ఆర్థిక మంత్రి కేశవ్ ప్రత్యేక చొరవతో అభివృద్ధిలో బెలుగుప్ప మండలం ముందంజలో ఉందని, ప్రభుత్వ పాఠశాలలను ప్రతిష్టం చేయడానికి కలెక్టర్ శ్రీకారం చుట్టారని, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పేరుతో ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ కు ధీటుగా రూపొందించడానికి, ప్రణాళిక రచన చేశారు, ఈ నేపథ్యంలో 10రోజుల కిందట డిఈఓ ప్రసాద్ బాబు, ఇటీవల రిటైర్డ్ అయిన గుత్తి డిప్యూటీ డిఇఓ (బెలుగుప్ప మండలానికి చెందిన) మల్లారెడ్డి తో స్కూలు ఏర్పాటుపై కలెక్టర్ చర్చించారనీ, పైలెట్ ప్రాజెక్టుగా ఉరవకొండ నియోజవర్గం, బెలుగుప్ప ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆనంద్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన బెలుగుప్ప హైస్కూల్లో ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుకునేలా అవకాశం కల్పించనున్నారు, కనీసం 1000 మంది విద్యార్థులు ఉండేలా చూస్తున్నారు. ప్రస్తుతం బెలుగుప్ప గ్రామంలో (ఎలిమెంటరీ మైన్ స్కూల్, ఎలిమెంటరీ ఎస్సీ కాలనీలో స్కూల్, అంగన్వాడి కేంద్రాలలో) మొత్తం ఈ స్కూల్లో 250మంది చదువుకుంటున్నారు. జెడ్పి ఉన్నత పాఠశాలలో 350 మంది వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. మిగిలిన 400మంది విద్యార్థులను మండలము నుంచి ఇక్కడికి రప్పించేందుకు అవసరమైన రీతిలో జడ్పి ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దుతున్నారు. అవసరమైన గదులు, విద్యార్థులకు వసతులు, ల్యాబ్లు, క్రీడామైదానం, టీచర్లు ఏర్పాటు చేస్తారు. మరోవైపు విద్యార్థులకు పల్లెల నుండి తీసుకోవడానికి రవాణా కోసం ప్రత్యేకంగా మూడు బస్సులు ఏర్పాటు చేయనున్నారనీ, దాదాపు 200 మంది విద్యార్థుల కోసం హాస్టల్ వసతి, పాఠశాల ఆవరణంలో పచ్చదనంతో ఆకర్షణంగా ఉండాలని మొక్కలు నాటనున్నారు. “ఇది అందరి బాధ్యత” స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ పాఠశాల ఏర్పాటుకు అన్ని శాఖలకు కలెక్టర్ బాధ్యతలు అప్పజెప్పనున్నారు. విద్య, సంక్షేమ శాఖలు, డ్వామా ఐసిడిఎస్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలు పాఠశాలలో వసతుల కల్పనకు తమ వంతు సాయం అందించనున్నారు. నియోజవర్గ, మండల ప్రజాప్రతినిధులు, దాతలు సహకారం తీసుకొనన్నారు. ఆ పాఠశాలను స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ తీర్చిదిద్దడానికి ఏమేమి కావాలో వాటిని ప్రణాళిక రూపంలో తయారుచేసి ఇచ్చే బాధ్యతలను డీఈవో ప్రసాద్ బాబు, ఇటువంటి ఉద్యోగ విరమణ పొందిన మల్లారెడ్డి కు కలెక్టర్ అప్పగించారు. నియోజవర్గాన్ని, మరియు బెలుగుప్ప మండలాన్ని అభివృద్ధి బాటలో తీసుకుపోవడంలో ప్రత్యేక చొరవ చూపిస్తున్న ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, శీనప్పకు మండల టిడిపి నాయకులు జన్మజన్మలకు ఋణపడి ఉంటామని తెలియజేశారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## బసవేశ్వర వాహనంపై చంద్రమౌళీశ్వరుడు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠంలో గవి మఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఐదో రోజు ఉత్సవాల్లో భాగంగా చంద్రమౌళీశ్వరుడు బుధవారం రాత్రి బసవేశ్వర వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు విరూపాక్షయ్య గవి సిద్దేశ్వర స్వామికి విశేష పూజలు జరిపారు. గవి మఠం పీఠాధిపతులు చన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ పర్యవేక్షణలో ఉత్తరాధికారి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వామి ఆధ్వర్యంలో చంద్రమౌళీశ్వర స్వామి మూలమూర్తిని సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించారు. అనంతరం చంద్రమౌళీశ్వర స్వామికి విశేష పూజలు జరిపి తదుపరి స్వామి వారిని మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి బసవేశ్వర వాహనంపై కొలువు దీర్చారు. అక్కడ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించి తదనంతరం ఉత్సవ మూర్తిని ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. తిరిగి వాహనాన్ని గవి మఠం ప్రాంగణం వరకు లాగి యధా స్థానానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆదోని చౌకీ మఠం పీఠాధిపతులు కళ్యాణ స్వామి, అల్లూరు సిద్ధ గంగ మఠం స్వాములు చెన్న బసవ స్వామి, తుమకూరు స్వామి షణ్ముఖ స్వామి, మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, వీరశైవ సమాజం ప్రతినిధులు పాటిల్ నాగన్న గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్, మోపిడి చంద్రమౌళి, తిప్పే స్వామి, సుధాకర్ రెడ్డి, లోకేష్, ఆమిద్యాల యోగేష్ గౌడ్, పాల్తూరు శంకర్, డిష్ మల్లికార్జున, నీలకంఠ, మఠం సిబ్బంది గోపాల్ కృష్ణ, మధు, నారాయణస్వామి, వెంకటేశులు, రఘు, కరిబసీ, గణేష్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసిన ఎజిసిడిఓ అనిత..



**రామగిరి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను బుధవారం సత్యసాయి జిల్లా ఏజిసిడిఓ అనిత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న 100 డేస్ యాక్షన్ ప్లాన్ గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. భోజనం సదుపాయాన్ని, పాఠశాల వసతులకు సంబంధించిన వివరాలను ఎస్ ఓ సౌమ్యలతను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పదవ తరగతిలో మంచి ఫలితాలను తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్యక్షా.. అంగన్వాడీ కేంద్రాలు, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి..



అసెంబ్లీలో మరోసారి వాణి వినిపించిన ఎమ్మెల్యే పరిటాల సునీత..

**అద్దె భవనాలు, పాత భవనాల్లో అంగన్వాడీలు ఉన్నాయన్న సునీత..**

**నూతన భవనాలు, అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి...**

**అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిగణలోకి తీసుకోవాలని కోరిన సునీత...**

**రామగిరి మేజర్ న్యూస్:** అధ్యక్షా..అంగన్వాడీ కేంద్రాల్లో నెలకొన్న సమస్యల్ని.. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని అసెంబ్లీ వేదికగా మరోసారి ఎమ్మెల్యే పరిటాల సునీత తన వాణి వినిపించారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో జీరో అవర్ లో ఆమె మాట్లాడుతూ పిల్లలకు తొలి గురువు అంగన్వాడీ కార్యకర్త అయితే.. తొలి పాఠశాల అంగన్వాడీ కేంద్రం అన్నారు. అలాంటి కొన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేవన్నారు. కొన్నిచోట్ల ఇంకా బాడుగ ఇళ్లలో కేంద్రాలు నడుస్తుండగా.. మరికొన్ని చోట్ల ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. గత ప్రభుత్వంలో నాడు - నేడు అని చెప్పి కొన్ని అంగన్వాడీ కేంద్రాల పనులు మధ్యలో వదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా టాయిలెట్స్ నిర్మాణాలు, త్రాగునీటి సౌకర్యం పనులు జరుగుతున్నాయన్నారు. చాలా చోట్ల అంగన్వాడీ కేంద్రాలకు కాంపౌండ్ వాల్స్ అడుగుతున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 55 నూతన అంగన్వాడీ భవనాలు మంజూరు చేయాలని.. అసంపూర్తిగా ఉన్న 32అంగన్వాడీ భవనాల పనులను పూర్తి చేయాలని కోరారు. 69 అంగన్వాడి కేంద్రాలకు కొత్త కాంపౌండ్ వాల్స్ మంజూరు చేయాలన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలోనూ పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు అంగన్వాడీ ఆయాలకు ప్రమోషన్లు ఇచ్చారని.. అలాగే సెల్ ఫోన్లు ఇచ్చి వారి పనితీరు మెరుగుపడేలా చేస్తున్నారన్నారు. కానీ గత కొన్ని రోజులుగా వారు తమ దృష్టికి కొన్ని సమస్యల్ని తీసుకొస్తున్నారని వివరించారు. వారికి వేతనాలు తక్కువగా ఉన్నందున ప్రభుత్వ పథకాలు అమలయ్యేలా చూడాలన్నారు. ఇంకా వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా చొరవ చూపాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే సునీత కోరారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# జంబులబండ శ్రీ కొల్లాపురమ్మ కరియమ్మల జాతర మహోత్సవం విందులో వైసిపి శ్రేణులు

### ఘనంగా సన్మానించిన వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పాండు

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం జమ్మల బండ గ్రామంలో బుధవారం జరిగిన శ్రీ కొల్లాపురమ్మ, శ్రీ కరియమ్మల పెద్ద జాతర మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి నరసేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ తిప్పేస్వామి,వైసిపి రాష్ట్ర కుంచిటి వక్కలిగా అనుబంధ కమిటీ చైర్మన్ జి. రంగే గౌడ్,ఇంచార్జి ఈరలక్కప్ప, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపించారు. మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం వారు వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పాండురంగప్ప నివాసం చేసారుకుని అమ్మవార్ల పెద్ద జాతర మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విందు భోజనంలో పాల్గొన్నారు. తమ ఆహ్వానం మన్నించి తమ స్వగృహంనకు విచ్చేసిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే, వైసిపి శ్రేణులకు పాండురంగప్ప శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పాండురంగప్ప కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.



## జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం జంబులబండ గ్రామంలో కొల్లాపూరి అమ్మవారి జాతర మహోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వైస్సార్ పార్టీ సెంట్రల్ సీఈసీ మెంబర్ డాక్టర్ ఎం తిప్పేస్వామి జాతర కార్యక్రమంలో పాల్గొన్నందుకు బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు. గుడిబండ వైస్ ఎంపీపీ రత్నమ్మ శివకుమార్ గృహం, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు పాండు, నాగరాజు స్వగృహం నందు విందులో పాల్గొని ఆయన ను అందరూ చాలా సంతోషంతో ఆహ్వానించి శాలువాలతో సన్మానించినారు మాకు చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచులు కదిరేపల్లి సర్పంచ్ మూర్తి, రాళ్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ సర్పంచి రంగనాథ్ ఎంపీటీసీలు మాజీ సింగల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్ సీనియర్ నాయకులు రమేష్ మంజునాథ్ సుధీర్ రెడ్డి కౌన్సిలర్ సీనా అంజి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### నియోజకవర్గ చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షులు, జనసైనికులు వెంకటేష్ గుప్తా



**మడకశిర, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నేడు నిర్వహిస్తున్న జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజకవర్గ చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షులు జన సైనికులు వెంకటేష్ గుప్తా నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన ఉద్యమి సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. పార్టీలో సభ్యత్వం కలిగి ఉంటే ప్రత్యేక గుర్తింపు గౌరవం లభిస్తుందన్నారు. ఈ సభ్యత్వం వలన పార్టీ కార్యక్రమాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. పార్టీ కమిటీల్లో బాధ్యతలు అప్పగించేందుకు సభ్యత్వం తప్పనిసరి అన్నారు. సభ్యత్వం తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో నాయకులుగా ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. అదేవిధంగా ఉద్యమి సభ్యత్వం ద్వారా సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా ధ్వారా మీ కుటుంబానికి భరోసా కల్పించడం జరుగుతుందన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకలు.

### హాజరైన వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, నాయకులు.

**మడకశిర, మేజర్ న్యూస్:** బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకలను బంజారా కులస్తులు బుధవారం స్థానిక పట్టణంలోని షిరిడి సాయిబాబా దేవస్థానం ప్రాంగణంలో నియోజకవర్గం లోని 28 తాండాలలో ఉన్న బంజారా కులస్తులందరూ ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు బంజారా కులస్తులు, పెద్దలు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి , తాలూకా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు నరసింహ, తాలూకా పబ్లిక్ వింగ్ అధ్యక్షులు సికిందర్ , హరేముద్రం వైయస్సార్సిపి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు, బంజారా కులస్తులు, పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## నవోదయ విద్యాలయం ను తనిఖీ చేసిన అబ్జర్వర్ సచ్చితానంద ప్రసాద్

**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయం పి ఎం శ్రీ పాఠశాలల జిల్లా పరిశీలకులు సచితానంద ప్రసాద్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రిన్సిపల్ కార్యాలయంలో డి ఈఓ కిష్టప్ప, ఎంఈఓ నాగరాజు, ప్రిన్సిపాల్ నాగరాజు విద్యాలయ స్థితిగతులపై సమీక్షించారు. అనంతరం , సైన్స్ , లేబరేటరీ లను పరిశీలించారు. అందులో ఉన్న పలు పరిశోధన పరికరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. డిజిటల్ తరగతులు చూచి వివిధ తరగతులు జరుగుతున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డైనింగ్ హాల్ , కిచెన్ లను పరిశీలించి మరింత శుభ్రతగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మమేకమయ్యారు. పాఠ్యాంశాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని సబ్జెక్టుల్లో తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా అని పిల్లలతో ఆరా తీశారు. విద్యార్థులు కూడా విద్యపై శ్రద్ధ కనబరచాలన్నారు. విద్యతోపాటు క్రీడలు, ఎన్ సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ కూడా శ్రద్ధ కనపరచాలని సూచించారు. విద్యాలయాల సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పచుకోవాలని విద్య అయి ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఆధునిక పద్ధతులలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలు బోధించాలని సూచించారూ.



## పన్నుల వసూళ్లపై కమిషనర్ జశ్వంత్‌రావు సూచనలు

**అనంతపురం కార్పొరేషన్ మెజర్ న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ రెవిన్యూ ఇంజనీరింగ్ విభాగ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంటి పన్నులు నీటి పన్నుల బకాయిలను వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. ఈ పన్నులు మార్చి 31, 2026 లోపల వసూలు చేయడానికి కేవలం 34 రోజులు మాత్రమే సమయం ఉన్నందున రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, వార్డు అమెనిటీస్ సెక్రటరీలు ఫిట్టర్లు అందరూ ప్రతిరోజు క్షేత్రస్థాయిలో ఉదయం 8 గంటల లోపు పన్నుల బకాయిల వసూళ్లకు హాజరు కావాలన్నారు. ఇంటి పన్నులు, నీటి పనులు దీర్ఘకాలంగా ఎక్కువ మొత్తంలో ఉన్న బకాయిల అసెస్మెంట్ లను గుర్తించి వాటిని వసూలు చేయడానికి రెవిన్యూ ఆఫీసర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాధ్యత తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా ఫిట్టర్లు అందరూ కూడా అపార్ట్మెంట్ యజమానులు లేదా ప్రెసిడెంట్లను కలిసి నీటి పన్ను బకాయిలను కట్టించడానికి తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఇంటి పన్నులు 19 లక్షల రూపాయలు, నీటి పన్నులు 10 లక్షల రూపాయలు వసూలు చేయవలసిందిగా టార్గెట్ నిర్ధారించారు. డిప్యూటీ కమీరషనర్, ఎస్ ఈ లు ఇద్దరు కలిసి సమన్వయంతో పనిచేసి ఇంటి పన్నులు, నీటి పన్నుల బకాయిలు వంద శాతం వసూలు చేయడానికి పర్యవేక్షించవలసిందిగా ఆదేశించారు. నగరాన్ని అభివృద్ధి చేయడానికి పన్నులే కీలకమని గుర్తించి అందరూ రెవెన్యూ ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసే ఇంటి పన్నులు, నీటి పనులు వంద శాతం వసూలు చేయవలసిందిగా కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి ఎస్ ఈ రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్ హుస్సేన్, రెవెన్యూ ఆఫీసర్లు లక్ష్మీదేవి సుజాత, ఆర్ఐలు, డి,ఈ లు, ఏఈలు ఫిట్టర్లు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర ప్రజల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాన్నే పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావుకు ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అజయ్ బాబు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ పబ్లిక్ హెల్త్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న అనేక ఫైళ్లు పరిష్కారం కాకపోవడం వల్ల కార్మికులు తమ విధులు పూర్తి చేసిన తర్వాత కూడా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఎంహెచ్ఓ పర్యవేక్షణలో జరగాల్సిన పనులు సక్రమంగా జరగకపోవడం, ఒకే అధికారిపై అధిక బాధ్యతలు ఉండటం వలన సమస్యలు పేరుకుపోతున్నాయని పేర్కొన్నారు. అడిషనల్ వర్కర్స్‌కు రెండు నెలలుగా జీతాలు విడుదల కాలేదని, అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తూ మరణించిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా నాలుగు ఐదు నెలలుగా మంజూరు కాలేదని తెలిపారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు అవుట్సోర్సింగ్ సంబంధించిన కారుణ్య నియామకాలు మూడు సంవత్సరాలుగా ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయమని అన్నారు. ప్రమోషన్లు, రెగ్యులర్ కారుణ్య నియామకాల ఫైళ్లు, ఆప్కాస్ డేటా సవరణలకు సంబంధించిన అంశాలు కూడా పెండింగ్‌లోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మినెంట్ కార్మికులకు అందించాల్సిన కొబ్బరినూనె, సబ్బులు, కుట్టుకూలీలు, వంటి ప్రాథమిక సదుపాయాలు కూడా సకాలంలో అందడం లేదని తెలిపారు. పారిశుద్ధ కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించి న్యాయం చేయాలని కమిషనర్ ను అజయ్ బాబు కోరారు.



# ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమాఖ్యకు అనంతపురం జిల్లా వైస్ చైర్మన్ గా పి.శ్రీధర్ బాబు ఏకగ్రీవ ఎన్నిక





**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్నటువంటి ల్యాబ్ టెక్నీషియన్ పి.శ్రీధర్ బాబు ఏపీ ఎన్జీవో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులుగా మరియు ఆంధ్రప్రదేశ్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఉంటూ నిన్నటి రోజున నన్ను అనంతపురం జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమాఖ్యకు వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల నుండి నన్ను జిల్లా వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం జరిగినది. ఈ ఎన్నికకు సహకరించినటువంటి జేఏసీ చైర్మన్ మాధవ్ కి రాష్ట్ర ఏపీ ఎన్జీవో అధ్యక్షులు విద్యాసాగర్ కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు రావలసినటువంటి 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని, 29% ఐ ఆర్ ఇవ్వాలని, 11వ పిఆర్సి బకాయిలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్నటువంటి డి ఎ లు చెల్లించాలని, కాంటాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఈ హెచ్ ఎస్ ఎంప్లాయిస్ హెల్త్ కార్డ్ ను అన్ని ప్రభుత్వ ప్రవేట్ రికగ్నైజ్డ్ హాస్పిటల్లో వైద్య సేవలు అందించాలని, పెన్షనర్లకు అదనపు క్వాంటం ఆఫ్ పెన్షన్ చెల్లించాలని , ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు ఏపీ జేఏసీ స్టేట్ చైర్మన్ కామ్రేడ్ విద్యాసాగర్ గారు పిలుపునిస్తే అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులను, ఉపాధ్యాయులను, పెన్షనర్లను కలుపుకొని ఉద్యోగులకు రావాల్సినటువంటి అన్ని రకాల ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మహిళా ఉద్యోగులు పాల్గొనాలి



**కదిరి, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 7 తేదీన విజయవాడలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, తాలూకా అధ్యక్షుడు హరి ప్రసాద్ లు పిలుపు నిచ్చారు. బుధవారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు తాలూకా అధ్యక్షుడు హరి ప్రసాద్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ కదిరి తాలూకా అధ్యక్షుడు హరిప్రసాద్ అధ్యక్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని కోరారు. అలాగే మహిళా సభ్యులు లేవనెత్తిన అనేక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తదనంతరం విజయవాడ లో జరగబోయే మహిళా దినోత్సవం నకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ సెక్రటరీ చంద్రమౌళి, తాలూకా గౌరవాధ్యక్షురాలు ఫకృద్దీన్, తాలూకా సెక్రటరీ సుధాకర్ , కోశాధికారి చిన్నయ్య శెట్టి, డాక్టర్ హరిత , తాలూకా కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.

## పీడీఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 27న చలో విజయవాడ కార్యక్రమం

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలంలో పీడీఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు ఫిబ్రవరి 27న నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను మండల కేంద్రంలో బుధవారం విడుదల చేశారు. విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.6,400 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు హర్ష కుమార్ డిమాండ్ చేశారు. స్కాలర్షిప్‌లకు అడ్డంకిగా మారిన జీవో నంబర్ 77ను రద్దు చేయాలని, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న 4,200 పోస్టులను భర్తీ చేయాలని కోరారు. వసతి గృహ విద్యార్థులకు మెస్ మరియు ఇతర చార్జీలు పెంచి ఇవ్వాలని కూడా విజ్ఞప్తి చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.




## పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు అందజేత

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందజేస్తున్న పనిముట్లను సద్వినియోగం చేసుకొని పట్టణంలో ఎక్కడ పారిశుద్ధ్య సమస్యలు రాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. గుంతకల్ పట్టణంలోని ఒకటవ డివిజన్ నందు పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ మంగళవారం పనిముట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి పట్టణంలో ఎక్కడ పారిశుద్ధ్య సమస్యలు రాకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మురికి కాలువల్లో ఉన్నటువంటి మట్టిని పూడికతీత ద్వారా మట్టిని పక్కకు తీసివేసి కుప్పలుగా వేస్తున్నామని దానిని రెండు రోజుల తర్వాత ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా పట్టణంలోనే ధోనిముక్కల రోడ్డులో ఉన్నటువంటి టీడ్కో ఇళ్ల వద్ద పబ్లిక్ హెల్త్ పైపులైను పనులను పరిశీలించారు. అదేవిధంగా పట్టణంలోని 21 వ వార్డు మండిబజార్ నందు జరుగుతున్న డీసెల్టేషన్ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, టీపిబివో ఇన్చార్జి దేవేంద్ర, ఏఈ ప్రతాప్, వార్డు కౌన్సిలర్ కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మాతృశ్రీ వృద్ధాశ్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నిజాంవలి జన్మదిన వేడుకలు

**అమడగూరు, మేజర్ న్యూస్ :** గాజులపల్లి సమీపంలో శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నందు టిడిపి సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నిజాంవలీ జన్మదినంను పురస్కరించుకొని ప్రతిఏటా ఆశ్రమ నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ.. ఈ ఏడాది హుండీ ద్వారా 14000 లను ఆశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతికి అందజేశారు. ఆశ్రమంలోని వృద్ధులకు, దివ్యాంగులకు రుచికరమైన భోజనం, పండ్లలను కుటుంబసభ్యులతో కలిసి ఏర్పాటు చేశారు. ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి మాట్లాడుతూ 5 సంవత్సరాల నుండి మా ఆశ్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు, సలహాలు సూచనలు ఇస్తున్నారని, యువతరానికి స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలు స్తున్న నిజాంకు ఆశ్రమం తరఫున వృద్ధుల తరఫున హృదయ పూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, నాయకులు రామాంజులునాయుడు, బాబా ఖాన్, తిరుపాల్, నారాయణస్వామి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# అస్మిత ఖేలో ఇండియా

### పెంకాక్ సిలాట్ పోటీలకు పురం విద్యార్థులు

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని ఎల్ ఆర్ జి, కె జి బీ వి, విద్యార్థులు కేరళ రాష్ట్రం అలెప్పి పట్టణం లో జరిగే అస్మిత ఖేలో ఇండియా పెంకాక్ సిలాట్ సౌత్ జోన్ పోటీలకు ఎంపికయ్యారు. నెల్లూరు కొట్టమిట్టలోని షాదీ మంజిల్‌లో నవంబర్ 30, 2025న జరిగిన సిలాట్ లీగ్ -- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎల్ ఆర్ జి విద్యాలయం, కె జి బీ వి విద్యాలయాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి సౌత్ జోన్ స్థాయికి ఎంపికైన విషయం విద్యాలయాలకు గర్వకారణం.

ఎల్ ఆర్ జి విద్యాలయం విద్యార్థులు రుచిత, కృష్మితరాయ్, కె జి బీ వి విద్యార్థులు గౌతమి, సానియా, భావన, జానవి సౌత్ జోన్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలు ఫిబ్రవరి 27, 28 తేదీల్లో కేరళ అలప్పుజా జిల్లా కనిచుకులంగర సర్వీస్ కో-ఆపరేటివ్ ఆడిటోరియంలో జరగనున్నాయి. ఎల్ ఆర్ జి ప్రధానోపాధ్యాయురాలు సుధా, కె జి బీ వి ప్రధానోపాధ్యాయురాలు మాధవి విద్యార్థులను అభినందించారు. పెంకాక్ సిలాట్ రాష్ట్ర సిఈఓ. మనోజ్ సాయి. జిల్లా కార్యదర్శి జనార్ధన రెడ్డి, కోశాధికారి రియాజ్ బాషా, బాబా ఫక్రోద్దీన్, పి ఇ టి సావిత్రి, కోచ్ ఎన్ ఆర్ . ప్రవీణ్ కుమార్ సౌత్ జోన్‌లో ఉత్తమ ప్రదర్శనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం విద్యార్థుల కృషి, కోచింగ్ సమర్థతకు నిదర్శనం. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిల ప్రతిభలతో రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి వాటర్ బెడ్ వితరణ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గౌట్కూరులోని .బేరేక వృద్ధాశ్రమానికి సాయి ట్రస్ట్ ద్వారా సాయి నగర్ లోని నాగరాజు వారి సతీమణి కీర్తిశేషులు పద్మావతి జ్ఞాపకార్థం ఆశ్రమంలోని వృద్ధులు మంచి మీద ఉంటూ బెడ్ సోర్స్ తో బాధపడుతున్న వారి మరియు వాటర్ బెడ్ మరియు బ్లౌజులు వృద్ధులు కావాల్సిన వస్తువులను అందజేశా అందజేశారని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయికుమార్ తెలిపారు . ఆశ్రమంలో దాదాపు 50 మంది వృద్ధులు ఉండగా దాదాపు 6 మంది వృద్ధులు కేవలం మంచంకే పరిమితమై ఇబ్బంది పడుతూ బెడ్స్ రావడంతో బెడ్ సోర్స్ రావడంతో వారి బాధలు గమనించి నాగరాజు కి తెలుపగా వెంటనే స్పందించి వాటర్ పెట్టి బెడ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ రాఘవేంద్ర ఆశ్రమ నిర్వాహకులు దాతలు నాగరాజు హరీష్ షర్మిల తదితరులు పాల్గొన్నారు.



## తక్షణ ఆర్థిక సహాయం ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ

### రూ.5000/- అందజేత

**అనంతపురం, మేజర్ న్యూస్ :** రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నగర నందు పాల్తూరు ఓబులప్ప అనారోగ్యంతో మరణించారు. సమాచారం తెలుసుకున్న తక్షణమే ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ వారు మరియు రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ వారి ఇంటి దగ్గరికి వెళ్లి పార్థివ దేహానికి నివాళు లర్పించి ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ వారు స్థానిక వైయస్సార్ సిపి ఎంపీటీసీ మహబూబ్ బీ చేతుల మీదుగా 5000/-అక్షరాల ఐదు వేల రూపాయలు



నగదు వారి అంత్యక్రియలకు కుటుంబం వారికి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఎంపీటీసీ మహబూబ్ బీ మాట్లాడుతూ ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ వారు కుల మతాలకు అతీతంగా రుద్రంపేట పంచాయతీలోని పేద కుటుంబాలకి సహాయ సంక్షేమ సేవా కార్యక్రమాలు చేయుచున్నారు అలాగే ప్రతి కుటుంబానికి వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు అలాగే ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్‌లో మామిడి రైతుల కోసం సాంకేతిక సదస్సు

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో మామిడి రైతుల కోసం నిర్వహించిన అవగాహన సదస్సుకు విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమం జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఉమాదేవి, ఎఫ్ పి ఒ, సి ఈ ఒ, డి ఎం నరసింహమూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం డివిజన్లోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో మామిడి రైతులు పాల్గొన్నారు. మామిడి తోటలో శాస్త్రీయ పద్ధతులు, అధిక దిగుబడును సాధించే మార్గాలు, వ్యాధి కీటక నియంత్రణ, ఎగుమతి అవకాశాలు వంటి అంశాలపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఈ సీజన్ల తలెత్తి తోటల సమస్యలు, పండు రాల్చే వ్యాధులు వాళ్ళ నాణ్యత మెరుగుదలపై ప్రత్యేక సూచనలు అందించారు. జిల్లా ఉద్యానవన అధికారి ఉమాదేవి మాట్లాడుతూ మామిడి రైతులు సాంకేతికతను వినియోగించుకొని ఖర్చులు తగ్గించి లాభాలు పెంచుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటే అంతర్జాతీయ మార్కెట్ల కూడా మన మామిడి ఫలాన్ని తీసుకెళ్లి మార్కెటింగ్ చేసుకోవచ్చని తెలియజేశారు. ఎఫ్ పి ఓ, సీఈఓ డి ఎం మాట్లాడుతూ రైతులు సమూహాలుగా ఏర్పడి ఉత్పత్తిని మార్కెట్లో నిలువు చేసే



మధ్యవర్తుల భారం తగ్గుతుంది. ఎఫ్ పీ ఓ ద్వారా నిలువ ప్రాసెసింగ్, బ్రాడింగ్లకు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ సదస్సులో మామిడి రకాల ఎంపిక డ్రిప్ ఇరిగేషన్ ప్రాముఖ్యత ఎరువుల సమతుల వినియోగం ప్రభుత్వ సబ్సిడీ పథకాలపై వివరించారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ నుంచి మామిడి రైతులకు ఉచితంగా 100 కత్తెరలు పంపిణీ చేశారు.రైతుల సందేహాలకు నిపుణులు సమాధానాలు ఇచ్చారు. మొత్తానికి కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ లో జరిగిన ఈ అవగాహన సదస్సు మామిడి రైతుల కొత్త ఉత్సాహాన్ని నింపిందని పాల్గొన్న రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన సహాయ సంచాలకులు దేవానంద్, డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ సభ్యులు యశోద, ఏపిడి ధనంజయ, కెవికె పిసి చెన్నారాయుడు, అర్టికల్చర్ సైంటిస్ట్ యుగంధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్ములబండ డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఇంటిలో విందుకు హాజరైన ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం జమ్ములబండ గ్రామంలో కొల్లాపూరమ్మ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మరియు మండల ప్రధాన కార్యదర్శి డి శ్రీనాథ్ మూర్తి ఇంటిలో విందుకు హాజరైన టిడిపి జిల్లా అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఎమ్మెస్ ఉమాదేవి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ జిల్లా లీగల్ సెల్ రాధా కృష్ణ,మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ దుర్గేష్ శశిధర్ దాసరపల్లి క్రషర్ చంద్రప్ప , ఐదు మండలాలు కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జులు ప్రధాన కార్యదర్శులు కౌన్సిలర్లు సీనియర్ నాయకులు అధికారులు అన్ని అనుబంధ కమిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం చేరిన చిన్మయ అమృత మహోత్సవం యాత్ర

### పూర్ణ కుంభం తో ఆహ్వానం

### చౌడేశ్వరి కాలని నుండి చిన్మయ విద్యాలయం వరకు బైక్ ర్యాలీ

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** చిన్మయ అమృత మహోత్సవం యాత్ర అనేది చిన్మయ మిషన్ 75 సంవత్సరాల సేవా ప్రస్థానాన్ని గుర్తించే ప్రపంచవ్యాప్త కార్యక్రమం. ఇది పూజ్య గురుదేవ్ స్వామి చిన్మయానంద జీవితం, బోధనలను స్మరించుకుని జ్ఞానం, సేవ, భక్తి ద్వారా ఐక్యతను పెంపొందించే మహోత్సవం. హైదరాబాద్‌లో జనవరి 24, 25, 2026న ఎన్టిఆర్ స్టేడియంలో రెండు రోజుల వేడుకలు జరిగాయి. 50,000 మంది పాల్గొని భగవద్గీత 15వ అధ్యాయ పారాయణం, సంగీత గీతాలాపనలు, ప్రారంభం, 'గీతా పంచామృత్' గ్రంథావిష్కరణ జరిగాయి. ప్రపంచవ్యాప్త కార్యక్రమాలు చిన్మయ అమృత యాత్ర (35,000 కి.మీ. తీర్థయాత్ర), సమష్టి గీతా పారాయణాలు, హనుమాన్ చాలిసా హవనాలు, అక్టోబర్ 2026లో ఢిల్లీలో గ్రాండ్ సమ్మేళనం ఉన్నాయి. చిన్మయ మిషన్ 350ం కేంద్రాలు,






1000ం ప్రచురణలు, విద్యా సంస్థలు, గ్రామీణ సేవల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతోంది. స్వామి అనుకూల నందాజి, స్వామి సువిరా నందాజీ , స్వామి తురియానందాజీ నాయకత్వంలో ఈ మహోత్సవం గురు కృప, గీతా జ్ఞానంతో అందరినీ ప్రేరేపిస్తోంది. చిన్మయ అమృత యాత్ర చిన్మయ మిషన్ 75 సంవత్సరాల వేడుకలలో ముఖ్య భాగం. ఇది పూజ్య గురుదేవ్ స్వామి చిన్మయానంద వారసత్వాన్ని భారతదేశం అంతటా వ్యాప్తి చేసే 295 రోజుల జాతీయ తీర్థయాత్ర. పూణే చిన్మయ విభూతిలో డిసెంబర్ 31, 2025న ప్రారంభమై, అక్టోబర్ 23, 2026న ఢిల్లీ భారత్ మండపంలో సమాప్తం అవుతుంది. 35,000 కి.మీ. ప్రయాణంతో భారతదేశం, నేపాల్, శ్రీలంకను కలుపుతుంది. ప్రతి స్థలంలో పాదుకా పూజలు, భజనలు, సేవా కార్యక్రమాలు, డిజిటల్ యజ్ఞం (గురుదేవ్ ప్రసంగాలు ప్రాంతీయ భాషల్లో) జరుగుతాయి. యువతను భగవద్గీత జ్ఞానంతో ప్రేరేపించేందుకు ప్రజా సమావేశాలు, సత్సంగాలు నిర్వహిస్తారు. ప్రస్తుత , అనంతపురం శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో యాత్ర కొనసాగుతోంది. దీనిని 'వీల్స్ ఆన్ విజ్‌డమ్'గా పిలుస్తారు. చిన్మయ అమృత మహోత్సవ యాత్ర హిందూపూర్‌లో ఫిబ్రవరి 25, 26, 2026 తేదీల్లో జరుగుతున్నది. ఇది చిన్మయ మిషన్ హిందూపూర్ కేంద్రంలో భాగంగా పాదుకా పూజలు, భజనలు, సత్సంగాలు, యువతకు ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు ప్రజా సమావేశాలు, భగవద్గీత జ్ఞాన ప్రచారం, సమాజ ఐక్యత. ఈ కార్యక్రమంలో యువ వీరాస్, ఇతర స్వామీజీలు, బ్రహ్మచారి, బ్రహ్మచారినిలు, విద్యాలయ మేనేజ్మెంట్ అండ్ స్టాఫ్ , వివిధ పాఠశాలల చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## కొట్టంవారిపల్లిలో తాగునీరు సమస్య

### పట్టించుకోని పంచాయతీ అధికారులు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ధనియానిచెరువు గ్రామ పంచాయతీ లో కొట్టంవారిపల్లెలో 10 రోజుల నుంచి తాగు నీరు సమస్య నెల తోందని గ్రామ ప్రజలు బుధవారం వాపోయారు. పంచాయతీ అధికారులకు పలు మార్లు తెలిసినప్పటికీ ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు రేపు అంటూ కాలయాపన చేస్తున్నఅధికారులపై చర్యలు తీసు కొని మోటార్ మరమ్మత్తులు చేసి తాగు నీరు అందేలా చూడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. గత 10 రోజులుగా గ్రామ సమీపంలోని వ్యవసాయ పంపు షెడ్ల దగ్గర నుంచి తాగునీరు ను మోసుకొస్తున్నామన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు.

## విద్యార్థిని చదువుకు సహాయం, కుటుంబానికి నిత్యవసరాలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డా. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో ఓ విద్యార్థిని చదువు కోసం సహాయంతో పాటు వారి కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను పుట్టినిల్లు ఆశ్రమంలో బుధవారం అందించారు. ట్రస్ట్ సభ్యులు కీర్తిశేషులు జూటూరు కేశవ రెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి చంద్రకళ వారి సహకారంతో ఈ



కార్యక్రమానికి సహాయం అందించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేశవ్ ఉపాధ్యాయురాలు భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ పరిసరాలు శుభ్రంగా.. ప్రశాంతంగా ఉంచుదాం..

### ఎంపీపీ ఆదినారాయణ యాదవ్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** సమాజాన్ని సన్మార్గంలో నడిపి, మానసిక ప్రశాంతత, దైవభీతి, ఆధ్యాత్మికత పెంపొందించే దేవాలయాల పరిసరాలు ప్రశాంతంగా పరిశుభ్రంగా ఉంచడానికి అందరూ కృషి చేయాలని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ కోరారు. బుధవారం మండల పరిధిలోని సంకేపల్లి సమీపానగల పరుషమానులలో స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వీరనారాయణ స్వామి కొలువై ఉండే ఆలయ ప్రాంగణంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో చెత్తను తొలగించారు. మహా శివరాత్రి పండుగ సందర్భంగా స్థానిక పరుశమానులలో నిర్వహించిన వీరనారాయణ స్వామి జాతర సందర్భంగా పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. కోరికలు కోరుకోవడానికి, మొక్కులు తీర్చుకొనడానికి, పూజలు చేయడానికి స్వామివార్లను దర్శించుకోవడానికి, మానసిక ప్రశాంతత పొందడానికి నిత్యం భక్తులు దేవాలయాలను సందర్శించడం జరుగుతుందని, అటువంటి ఆధ్యాత్మిక కేంద్రాలు దేవాలయాలను పరిశుభ్రంగా, ప్రశాంతంగా ఉంచుకోవాలని కోరారు. నిత్యం వచ్చే భక్తులు చెత్తాచెదారం, మురుగునీటి కారణంగా దోమలు పెరిగి వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా దేవాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో భాగంగా వీరనారాయణ స్వామి జాతర ప్రాంతంలో పరిశుభ్రత కార్యక్ర మాన్ని చేపట్టడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో సంకేపల్లి సర్పంచ్ ప్రసన్న లక్ష్మీ గోపాల్, నాగభూషణం, ఆది, రవీంద్రారెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు పలువురు ప్రజలు పాల్గొన్నారు.



# పార్టీలో సభ్యత్వం లేకుండా నామినేటెడ్ ప్రభుత్వ పదవులు లభించవు

### - జనసేన రాష్ట్ర నాయకులు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** జనసేన పార్టీలో సభ్యత్వం లేకుండా ఎలాంటి నామినేటెడ్, ప్రభుత్వ పదవులు, లభించని హిందూపురం పార్లమెంట్ జనసేన సమన్వయకర్త షేక్ రియాజ్ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా జనసేన పార్టీ ఉద్యమి. జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం సన్నాహ సభ బుధవారం పుట్టపర్తి చిత్రావతి రోడ్లోనీ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా నియమించబడ్డ ఒంగోలు షేక్ రియాజ్, ఆహుడా చైర్మన్ టిసి వరున్ ,రాష్ట్ర నాయకుడు మధుసూదన్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్, జనసేన స్టేట్ డైరెక్టర్ మణి ప్రియ కదిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ చౌదరి, బ్లూమూన్ శివశంకర్ , హిందూపురం ఉమేష్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, రాప్తాడు పవన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



ఈ సందర్భంగా పార్లమెంట్ సమన్వయకర్త షేక్ రియాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో సమన్వయకర్తలను నియమించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని దానిని ఒక పండుగ వాతావరణంలో నిర్వహించే విధంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని 26వ తేదీ నుండి ప్రారంభించనుందని పార్టీపై ఎక్కువ మక్కువ చూపుతున్న వారిని పార్టీలో చేర్చుకొని సభ్యత్వాన్ని అందజేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం మా నాయకుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని అతని కలలు సాకారం చేసేందుకు మనమంతా ఉద్యమించాలన్నారు. నియోజకవర్గ మండల నాయకుల సమన్వయంతో గడపగడపకు వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గతంలో కంటే రెట్టింపు స్థాయిలో ఉత్సాహంగా చేయాలని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థలలో పాల్గొనాలంటే పార్టీ సభ్యత్వం ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని పవన్ కళ్యాణ్ గారు లీడర్ షిప్ టు మెంబర్షిప్ చేయాలని అంటారని, కావున జనసైనికులు వీర మహిళలు నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఆహుడా చైర్మన్ టి సి వరుణ్ మాట్లాడుతూ నేటి నుండి ఈ పండుకు వాతావరణం లో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని ,దీనికి జన సైనికులంతా కృషి చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర నాయకులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే రెట్టింపు స్థాయిలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాలను శ్రీ సత్యసాయి జిల్లా నుండి చేసి చూపించాలని జనసైనికులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మహోత్సమైన కార్యక్రమంలో ప్రతి జన సైనికుడు వీర మహిళ ఈ 14 రోజులు పాటు కష్టపడి జనసేన సభ్యత్వాన్ని రెట్టింపు స్థాయిలో తీసుకువెళ్తే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, దీనివలన పార్టీకి ఎంతో మేలు జరుగుతుందని, భవిష్యత్తులో నిర్వహించే ఎన్నికలలో గెలుపు సునాయసమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు అల్లాడి జయరాం ,మేకల ఈశ్వర్, మహేష్ ,గోరంట్ల సంతోష్ , జనసేన నాయకులు కొత్తచెరువు గూడా సోము, పూల గోవర్ధన్, వెంకటేష్, సురేష్ ,కమ్మల నరేష్, వీర మహిళ కదిరి జయశ్రీ , తోపాటు పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీయు సమర శంఖం విజయవంతం...

### చలో విజయవాడలో గళం విప్పిన ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధపు రామాంజనేయులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. బుధవారం విజయవాడ ధర్నా చౌక్ వద్ద చేపట్టారు. ఆర్థికపరమైన అంశాలు అయిన 12వ వేతన కమిషన్ ఏర్పాటు చేయాలి. 30 శాతం మధ్యంతర భృతి ప్రకటన. పెండింగ్ డిఏలు తక్షణ మంజూరు. సిపిఎస్ రద్దు ఓపిఎస్ అమలు. పదవీ విరమణ అనంతరం సౌలభ్యాలు వెంటనే మంజూరు చేయాలని, మెమో నంబర్ 57 ను అమలు చేయాలన్న డిమాండ్లతో తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి పెద్ద ఎత్తున దాదాపుగా పదివేల మందికి హాజరై విజయవంతం చేశారు . ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించకపోతే భవిష్యత్తులో కుటుంబాలతో సహా రోడ్లపైకి వచ్చి నిరసన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర నాయకులు సూర్యుడు, కృష్ణమూర్తి, రాజశేఖర్, ఫణి భూషణ్ జిల్లా నాయకులు సుధాకర్, నాగభూషణ, బాబ్జి, నాయక్, పెద్దన్న, మల్లికార్జున, ఆదినారాయణ, శ్రీనివాసులు, రామకృష్ణ దాదాపు అనంతపురం జిల్లా నుండి 400కు పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధపు రామాంజనేయులు



# విద్యార్థుల విద్యా సమస్యలను పరిష్కరించండి

### సిలబస్ పూర్తికాకముందే పరీక్ష ఎందుకు?

### అంబేద్కర్ గురుకులాల ప్రవేశ పరీక్షను వెంటనే పోస్ట్‌పోన్ చేయాలి

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీ మరియు వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ప్రభుత్వ సామాజిక సంక్షేమ శాఖపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయాలు బి ఆర్ ఎ జి సి ఈ టీ -2026) ప్రవేశ పరీక్షను మార్చి 1, 2026న నిర్వహించడం పేద, వెనుకబడిన ఎస్సీ విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్రమైన దెబ్బగా పేర్కొన్నారు. సిలబస్ పూర్తికాకముందే, కేవలం 10--15 రోజుల వ్యవధిలో పరీక్ష నిర్వహించడం విద్యార్థులపై అనవసర ఒత్తిడి సృష్టించడమేనని విమర్శించారు. ఇదే సమయంలో ఇతర గురుకుల శాఖలు అయిన మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకులాలు, ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాలు మరియు ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలు ఏప్రిల్ నెలలో పరీక్షలు నిర్వహిస్తుండగా, అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు మాత్రం మార్చి 1న పరీక్ష నిర్వహించడం స్పష్టమైన అసమానతగా పేర్కొన్నారు. మార్చి 15 నుండి ఏప్రిల్ 6 వరకు జరుగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల మధ్య విద్యార్థులను ఇరుక్కుపోయేలా చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక న్యాయం పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, అంబేద్కర్ పేరుతో నడిచే గురుకులాల విద్యార్థులపైనే అన్యాయం చేయడం బాధాకరం బి ఆర్ ఎ జి సి ఈ-2026 ప్రవేశ పరీక్షను తక్షణమే ఏప్రిల్ నెలకు మార్చాలి. కనీసం 45--60 రోజుల సన్నద్ధత సమయం ఇవ్వాలి. పేద, వెనుకబడిన విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడకూడదు. ప్రభుత్వం వెంటనే నిర్ణయం మార్చుకోకపోతే బహుజన్ సమాజ్ పార్టీ మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ చేపడతాం" అని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాదిగ రక్షణ పోరాట సమితి అధ్యక్షులు కేసుగాల వెంకటేశు, ఎస్సీ జనసంఘం రాష్ట్ర ఇన్‌చార్జ్ రాంప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్లాయప్ప, డివిజన్ ఇన్‌చార్జ్ సంఘాల శీను, అలాగే బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు నారాయణస్వామి మరియు సురేష్ పాల్గొన్నారు.





# కూడేరు సింగల్ విండో సొసైటీ బ్యాంకు చైర్మన్‌గా ఎన్నిక..

### తెదేపా సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులను. శ్రీధర్ చౌదరిని కలిసిన చైర్మన్ జయప్రకాష్ గౌడ్..



**కూడేరు మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల సహకార సింగల్ విండో సొసైటీ బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైన శుభ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులను, అలాగే తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిని బుధవారం కలిసి పెద్దలు మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు శ్రీధర్ చౌదరి ని మర్యాదపూర్వకముగా కలిసి పెద్దలు ఆశీర్వాదములు తీసుకోవడం జరిగిందిని. సింగిల్ విండో చైర్మన్ రామగౌని జయప్రకాష్ గౌడ్,విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పెద్దలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరి ఆశీర్వాదంతో ప్రజలకు సేవ చేస్తామని నిత్యం ప్రజల కోసం, పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడేరు గ్రామ టిడిపి నాయకులు,సర్పంచ్ లలితమ్మ, బాటవెంకటేష్, నారాయణస్వామి,గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీధర్ నాయుడు, బొమ్మయ్య, గొల్ల వెంకటేష్, ఎద్దుల సుధాకర్, ముత్యాల అక్కలప్ప, అంకె భీమా, రోగన్నాల నాగరాజు, కుక్కపల్లి శంకర,చిన్న ఈశ్వరయ్య, డీలర్ శివ,గండి రామంజి, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు.

### హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవి, నాయకులు.

**మడకశిర, మేజర్ న్యూస్:** బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను బుధవారం స్థానిక పట్టణంలోని షిరిడి సాయిబాబా దేవస్థానం ప్రాంగణంలో బంజారా కులస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఎస్టీ కమిషన్ మెంబర్ వెంకటప్ప పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నరసేగౌడ్, కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, సేవాలాల్ కమిటీ నాయకులు, బంజారా కులస్తులు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# ఎక్సైజ్ శాఖలో పదోన్నతుల గందరగోళం

హెడ్ కానిస్టేబుల్స్‌కు అన్యాయం!!!

ఎక్సైజ్ శాఖలో పదోన్నతుల మోసం!!

జి.ఓ.33 (2017) బహిరంగ ఉల్లంఘన

హెడ్ కానిస్టేబుల్స్‌ను బలిచేస్తున్న పాలనా వ్యవస్థ కోటాల పేరుతో కబ్జా...

రివర్షన్ పేరుతో వేధింపులు...

వసూళ్ల ఆరోపణలపై మౌనం ఎందుకు?

ఎస్.ఐ. ప్రమోషన్లలో కోటాల ఉల్లంఘన...

కమిటీ నివేదికలూ బుట్టదాఖలా?
ప్రభుత్వ జోక్యం కోరుతున్న రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ ఉద్యోగులు

### ఇది పరిపాలనా వైఫల్యమా? లేక వ్యవస్థాత్మక దోపిడీనా?

**రాష్ట్ర ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం అందించే ఎక్సైజ్ శాఖలో వ్యవస్థాత్మక అన్యాయం, విధానాల బహిరంగ ఉల్లంఘన, అధికారుల మౌన మద్దతుతో సాగుతున్న అక్రమ పదోన్నతుల వ్యవహారం వెలుగులోకి వస్తోంది. 2017లో జారీ చేసిన జి.ఓ. నెంబర్ 33 ప్రకారం ఎక్సైజ్ శాఖలో ఎస్సై,పోస్టుల భర్తీకి సంబంధించి స్పష్టమైన కోటాలు ఉన్నప్పటికీ, ఆ జి.ఓ.ని ఇష్టానుసారంగా వక్రీకరిస్తూ, యూనిఫాం కేడర్ అయిన హెడ్ కానిస్టేబుల్స్‌ను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టారని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. జి.ఓ.33 (2017) అమలు ఎక్కడ? అధిక కోటాతో జూనియర్ అసిస్టెంట్ల దూసుకెళ్లింపు!!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వానికి కీలకమైన ఆదాయ వనరుగా నిలిచే ఎక్సైజ్ శాఖలో పదోన్నతుల విషయంలో తీవ్ర అసమతుల్యత, వివక్ష కొనసాగుతోందని రాష్ట్రవ్యాప్తంగా హెడ్ కానిస్టేబుల్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2017లో జారీ చేసిన జి.ఓ. నెంబర్ 33 ప్రకారం ఎక్సైజ్ శాఖలో ఎస్సై (Sub-Inspector) పోస్టుల భర్తీలో గ్రూప్--2 రిక్రూట్మెంట్‌కు -- 35%, హెడ్ కానిస్టేబుల్స్‌కు -- 40%,జూనియర్ అసిస్టెంట్లకు -- 25% కోటా స్పష్టంగా నిర్ణయించినప్పటికీ, ఈ నిబంధనలు ఆచరణలో పాటించడంలేదని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. గ్రూప్--2 రిక్రూట్మెంట్ ద్వారా 35% కోటా పూర్తిగా అమలు చేస్తున్న అధికారులు,అదే జి.ఓ.లో స్పష్టంగా పేర్కొన్న హెడ్ కానిస్టేబుల్స్ 40% కోటాను మాత్రం పూర్తిచేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు, జూనియర్ అసిస్టెంట్లకు కేటాయించిన 25% కోటాను మించి ఎస్సై పదోన్నతులు కల్పించడం ద్వారా, యూనిఫాం కేడర్ అయిన హెడ్ కానిస్టేబుల్స్‌కు తీవ్ర అన్యాయం జరుగుతోందని వారు వాపోతున్నారు.

### కమిటీ నివేదికలు కూడా పట్టించుకోరా?

ఇంతకు ముందు పనిచేసిన కొందరు కమిషనర్లు, ఎక్సైజ్ శాఖలో హెడ్ కానిస్టేబుల్స్ సంఖ్య అత్యంత తక్కువగా ఉందని గుర్తించి, ప్రత్యేక కమిటీని నియమించి పూర్తి స్థాయి నివేదికను కూడా సమర్పించినట్లు సమాచారం.ఆ నివేదికలోనూ "హెడ్ కానిస్టేబుల్స్ పదోన్నతుల లోటు తీవ్రంగా ఉంది" అని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఆ సూచనలను అమలు చేయడంలో అధికారులు విఫలమయ్యారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### 25--30 ఏళ్ల సేవ... అయినా ఎక్కని మెట్టు

డిగ్రీలు పూర్తిచేసి, పోటీ పరీక్షలు ఎదుర్కొని, 35--40 సంవత్సరాలపాటు విధులు నిర్వర్తించిన హెడ్ కానిస్టేబుల్, పదవీ విరమణకు దగ్గరయ్యే వరకూ కూడా ఎస్.ఐ.గా ఒక మెట్టు ఎక్కలేని దుస్థితి నెలకొంది. ఇదే సమయంలో, 25--30 ఏళ్ల వయసులో గ్రూప్--2 లేదా జూనియర్ అసిస్టెంట్‌గా వచ్చిన వారు, దశాబ్దాల పాటు ఎస్సై పోస్టులను ఆక్రమించడంతో, యూనిఫాం కేడర్‌కు అవకాశాలు దాదాపు శూన్యంగా మారాయి. ప్రభుత్వానికి మొర ఈ పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, జి.ఓ. నెం.33 (2017)ను యథాతథంగా అమలు చేయాలని,కోటాల ప్రకారం న్యాయబద్ధంగా పదోన్నతులు కల్పించాలని, హెడ్ కానిస్టేబుల్స్‌కు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. "రాష్ట్రానికి ఆదాయాన్ని అందించే శాఖలో పనిచేసే జవానులే నిర్లక్ష్యానికి గురవుతుంటే, ఇది ప్రజాస్వామ్య పాలనకే మాయని మచ్చగా మారుతుంద"ని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### 25% కోటా కాదు... అంతకుమించి కబ్జా!

మరోవైపు, జూనియర్ అసిస్టెంట్లకు కేటాయించిన 25% కోటాను మించి భారీగా ఎస్సై పదోన్నతులు కల్పించడంపై అధికార వర్గాలు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది. జూనియర్ అసిస్టెంట్లు అధికంగా ఉన్నారని ఇంతకు ముందు నియమించిన కమిటీలు కూడా స్పష్టంగా నివేదికలు ఇచ్చినా, ఆ నివేదికలను పూర్తిగా పక్కన పెట్టి, హెడ్ కానిస్టేబుల్స్‌ను మాత్రమే రివర్షన్‌కు సిద్ధం చేయడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి?
అని ప్రశ్నిస్తున్నారు. రివర్షన్ అంటే బలికావాల్సింది ఒక్క వర్గమేనా?
నిబంధనల ప్రకారం, అధికంగా ఉన్న కేడర్ నుంచే రివర్షన్ జరగాలి.
కానీ ఇక్కడ మాత్రం అధికంగా ఉన్న జూనియర్ అసిస్టెంట్లను కాపాడి, తక్కువ సంఖ్యలో ఉన్న హెడ్ కానిస్టేబుల్స్‌ను వెనక్కి పంపాలన్న ఆదేశాలు వెలువడటం తీవ్ర వివాదానికి దారితీస్తోంది. ఇది పరిపాలనా న్యాయసూత్రాలకు విరుద్ధం కాదా? అనే ప్రశ్నకు ఇప్పటివరకు సమాధానం లేదు.

### వసూళ్ల ఆరోపణలు-- మౌనంగా ఉన్న పైస్థాయి?

ఈ వ్యవహారంలో కొంతమంది ఉన్నతాధికారులు లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉద్యోగ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. అధిక కోటా కలిగిన వారు డబ్బులిచ్చి పదవులు కాపాడుకుంటున్నారా? రివర్షన్ భయం చూపి యూనిఫాం కేడర్‌ను బలిచేస్తున్నారా? అనే అనుమానాలు వెల్లువెత్తుతున్నా,
విజిలెన్స్, ప్రభుత్వం ఎందుకు మౌనం పాటిస్తున్నాయి?
అని ఉద్యోగులు నిలదీస్తున్నారు. 30--40 ఏళ్ల సేవ... చివరకు అవమానం డిగ్రీలు పూర్తి చేసి, ఉద్యోగ పోటీల్లో నిలబడి, మూడు దశాబ్దాలపాటు విధులు నిర్వర్తించిన హెడ్ కానిస్టేబుల్, కూడా ఎస్.ఐ. హోదా చూడలేని పరిస్థితి ఎక్సైజ్ శాఖలో కొనసాగుతోంది.
ఇదే సమయంలో,
యూనిఫాం కేడర్‌కు సంబంధం లేని వారు,
యువ వయసులోనే ఎస్సైగా చేరి, దశాబ్దాల పాటు ఆ పోస్టులను ఆక్రమించడంపై
తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.
ఇది పరిపాలనా వైఫల్యమా? లేక వ్యవస్థాత్మక దోపిడీనా?
రాష్ట్రానికి ఆదాయం తెచ్చే శాఖలోనే
సిబ్బంది కొరత, అద్దె భవనాలు,అద్దె వాహనాలు,ప్రమోషన్లలో అక్రమాలు తాండవిస్తుంటే, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే ఇది మరో పెద్ద పరిపాలనా స్కాండల్‌గా మారే ప్రమాదం ఉందని ఉద్యోగ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

### రివర్షన్ అంటే హెడ్ కానిస్టేబుల్స్‌కేనా?

ఇటీవల పదోన్నతుల సర్దుబాటు (రివర్షన్) అంశం తెరపైకి రాగా, అధికంగా ఉన్న జూనియర్ అసిస్టెంట్లను వెనక్కి పంపాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ, కేవలం హెడ్ కానిస్టేబుల్స్ మాత్రమే రివర్షన్ వెళ్లాలంటూ ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో, కొంతమంది ఉన్నతాధికారులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు కూడా ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.
లక్షల రూపాయల లావాదేవీలతో పదవులను కాపాడుకుంటున్నారన్న ఆరోపణలు, శాఖ ప్రతిష్ఠను మసకబారుస్తున్నాయి.

### ప్రభుత్వానికి స్పష్టమైన డిమాండ్

జి.ఓ.33 (2017)ను తక్షణమే యథాతథంగా అమలు చేయాలి
హెడ్ కానిస్టేబుల్స్‌కు 40% కోటా పూర్తి చేయాలి. అధికంగా ఉన్న జూనియర్ అసిస్టెంట్ల ప్రమోషన్లపై సమగ్ర విచారణ జరపాలి. వసూళ్ల ఆరోపణలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించాలి. అని రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

### జి.ఓ. అమలు ఒకరికి... ఉల్లంఘన ఇంకొకరికి?

జి.ఓ.33 ప్రకారం గ్రూప్--2 ద్వారా -- 35%,
హెడ్ కానిస్టేబుల్స్ ద్వారా -- 40%,
జూనియర్ అసిస్టెంట్ల ద్వారా -- 25%
అని స్పష్టంగా ఉన్నప్పటికీ, గ్రూప్--2 కోటాను మాత్రం అక్షరాలా అమలు చేస్తున్న అధికారులు, అదే జి.ఓ.లోని హెడ్ కానిస్టేబుల్స్ 40% కోటాను కావాలనే పక్కన పెట్టారని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# రాయలసీమకు ద్రోహంపై తలారి రంగయ్య గర్జన

రేవంత్, చంద్రబాబు 'చీకటి ఒప్పందాన్ని' తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

సీమ ఎత్తిపోతలపై వెన్నుపోటు పొడిస్తే సహించం

మార్చి 1న కడపలో భారీ బహిరంగ సభ

బాబు-రేవంత్ బంధంపై మాజీ ఎంపీ తలారి రంగయ్య నిప్పులు




కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :- రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాకట్టు పెట్టేలా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నారని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వై కా పా సమన్వయకర్త తలారి రంగయ్య ధ్వజమెత్తారు. బుధవారం నంద్యాల జిల్లా వైసీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, మాజీ ఎంపీ బ్రహ్మానంద రెడ్డి పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ ప్రాజెక్టుల విషయంలో జరుగుతున్న అన్యాయంపై తలారి రంగయ్య మండిపడ్డారు. "తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తాను ఆపివేయించానని గర్వంగా ప్రకటించారు. మరి పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి మా ప్రాంత నోళ్లు కొడుతుంటే, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు మౌనంగా ఉంటున్నారు?" అని రంగయ్య ప్రశ్నించారు. వీరిద్దరి మధ్య ఏదో 'చీకటి ఒప్పందం' కుదిరిందని, అందుకే రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను చంద్రబాబు ఖండించడం లేదని ఆయన ఆరోపించారు. రాయలసీమ ప్రాంతంపై చంద్రబాబుకు ఏమాత్రం అభిమానం ఉన్నా.. వెంటనే అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించాలని డిమాండ్ చేశారు. ఆగిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభిస్తానని చంద్రబాబు ప్రకటన చేయాలని కోరారు. టీడీపీకి అధికారం ఇస్తే అది ఈ ప్రాంతానికి శాపంగా మారిందని, సీమ ప్రజల పట్ల బాధ్యత లేకపోతే కాలగర్భంలో కలిసిపోతారని హెచ్చరించారు. రాబోయే భారీ ఉప ద్రవాన్ని ఆపడానికే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చారని రంగయ్య పేర్కొన్నారు. "మనం ఇప్పుడు మౌనంగా ఉంటే అది రాబోయే తరాలకు శాపంగా మారుతుంది. ఈ గడ్డ మీద పుట్టిన ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా స్పందించాలి" అని పిలుపునిచ్చారు. మార్చి 1వ తేదీన కడపలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేసి, రాయలసీమ పౌరుషాన్ని చాటాలని ఆయన కోరారు. ఈ సభ ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రాజెక్టును కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

## చెడు వ్యసనాల మోజులో పడి
# చోరీలకు పాల్పడుతున్న విద్యార్థులు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు చెడు వ్యసనాల మోజులో పడి సమీప బంధువుల ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న సంఘటన ఎన్ పి కుంటలో చర్చనీయాంశంగా మారింది. దొంగలించిన సొమ్ముతో మొబైల్ ఫోన్ కొనుగోలు చేసి, అందులో ఆన్‌లైన్ బెట్టింగులు తదితర జూద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారం గత కొన్ని నెలలుగా కొనసాగుతున్నట్లు సమాచారం. నలుగురిలో ఒక విద్యార్థి తన సమీప బంధువుల ఇళ్లలో నుంచి బంగారం దొంగలించి పాఠశాలకు తీసుకువచ్చి, మిగతా ముగ్గురు స్నేహితుల సహకారంతో సమీపంలోని కదిరి పట్టణం, అన్నమయ్య జిల్లా లోని గాలి వీడు మండల కేంద్రంలో తదితర ప్రాంతాల్లో అమ్మి జల్సాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై బాధితులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినప్పటికీ, కొంతమంది మధ్యవర్తులు బంగారు దొంగతనం విషయం బయటకు విషయం తెలియకుండా దుప్పటి పంచాయతీ నిర్వహిస్తూ మూడు రోజులుగా వ్యవహారాన్ని నానబె డుతున్నట్లు తెలుస్తోంది. బుధవారం ఈ విద్యార్థుల బంగారు దొంగలించిన విషయం ఎన్.పి కుంట గ్రామమంతా వ్యాపించడంతో కొందరు ప్రముఖులు రంగంలోకి దిగి సమస్యను సద్దుమణిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.
ఇంత జరుగుతున్నా పాఠశాల యాజమాన్యం గాని, పోలీసులు గాని స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై పోలీసులు సమగ్ర విచారణ జరిపితే పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ప్రజలు నుంచి అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ముగిసిన మండల విద్యాశాఖ
# అధికారుల శిక్షణ..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం, సత్య సాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల మండల విద్యాశాఖ అధికారులకు, ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల డైట్ అధ్యాపకులకు రెండు రోజులుగా జరుగుతున్న కెపాసిటీ బిల్డింగ్, గ్యారంటీడ్ ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమం అందరూ మండల విద్యాశాఖ అధికారులకు సమగ్ర అవగాహన కల్పించటంతో ముగిసింది. స్థానిక కొర్రపాడు లోని రీజినల్ ట్రైనింగ్ సెంటర్ లో అనంతపురం, సత్యసాయి జిల్లాల ఎంఈఓ లకు, బుక్కపట్నం డైట్ అధ్యాపకులకు అలాగే స్థానిక బుక్కరాయసముద్రం విజయభారతి బిఈడికళాశాలలో, కర్నూల్ నంద్యాల ఎంఈఓ లకు, కర్నూలు జిల్లా డైట్ అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో అనంతపురం పెనుగొండ ఉప విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు ,జాన్ రెడ్డప్ప, కపట్నం డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ సమగ్ర శిక్ష ఏఎమ్ఓ వేణుగోపాల్ సీఎంఓ చంద్రశేఖర్ , అలెస్కో రామచంద్ర,అసిస్టెంట్ ఏఎమ్ఓ లు నారాయణస్వామి, ఫణి రాజు, హెడ్మాస్టర్ రామాంజనేయులు, రిసోర్స్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.

# సోమఘట్టలో ఆర్థిక చైతన్య సదస్సు

**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:** గ్రామస్తులు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకుని సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మునీర్ అహ్మద్, కొడికొండ గ్రామీణ వికాస బ్యాంకు మేనేజర్ పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని సోమఘట్ట గ్రామంలో భారతీయ రిజర్వు బ్యాంకు ఆధ్వర్యంలోని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సహకారంతో నిర్వహించిన సదస్సులో వారు ప్రజలకు అవగాహన కల్పించారు. రహస్య సంకేత సంఖ్యలు, ఖాతా వివరాలు ఎవరితోనూ పంచుకోరాదని సూచించారు. సామాజిక భద్రత పథకాల ప్రాముఖ్యతను బ్యాంకు ప్రతినిధులు వివరించారు. జీవన జ్యోతి బీమా పథకం కింద బలిజిపల్లికి చెందిన కే. శ్రీనివాసులు అనారోగ్య కారణంగా మృతి చెందగా ఆయన తండ్రి కే. నారాయణప్పకు రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ధనుంజయ్, ఆర్బీఐ సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ హరికృష్ణ, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పట్టించుకోకుండా
# డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్న కూటమి నేతలు

### నగర సమస్యలపై కలెక్టర్ దృష్టి సారించాలి
### నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 25:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యలను,ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.నగర పాలక సంస్థ కార్యాలయంలో తన ఛాంబర్ లో మేయర్ మహమ్మద్ వసీం బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నేతలు సూపర్ సిక్స్ హామీల పేరిట ప్రజలను మభ్యపెట్టి అపద్దపు హామీలతో సూపర్ సక్సెస్ గా ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు.అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు గడుస్తున్నా ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ఏదో ఒక ఇన్ష్యూ తో ముందుకు వెళ్తున్నారని ఆయన విమర్శించారు.అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడి,తిరుమల లడ్డు కల్తీ అంటూ అసత్య ప్రచారాలు చేస్తూ కాలం గడుపుతున్నారన్నారు.అదే విధంగా అనంతపురం నగర పాలక సంస్థ లో సైతం కూటమి పాలనలో పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని విమర్శించారు. నగరంలో గత యేడాది నుండి మా దృష్టికి, మా పాలకవర్గం దృష్టికి వస్తున్న సమస్యలను కలెక్టర్ తోపాటు కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.నగరంలో పారిశుధ్యం దారుణంగా తయారైందని,చెత్త ట్రాక్టర్ లు తిరగడం లేదని,సిబ్బందిని ప్రశ్నిస్తే డీజల్ అరకొరగా వేయిస్తున్నారని పేర్కొంటున్నారన్నారు.అదే విధంగాడ్రైనేజీ కాలువలను తీయడం లేదని ,ప్రధాన రోడ్లు కూడా సరిగా ఊడ్చడం లేదని,ముఖ్యమంత్రి మాత్రం స్వర్ణ ఆంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర అంటూ ప్రతి నెలా మూడవ శనివారం షో చేస్తున్నారని ఆయన విమర్శించారు.వైసీపీ హయాంలో క్లాప్ వాహనాలు ఏర్పాటు చేసి ఇంటింటి చెత్త సేకరణ చేపట్టేదని గుర్తు చేశారు. నగర పాలక సంస్థలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కనీసం ఎంహెచ్ఓ ను నియమించలేని దౌర్భాగ్యం నెలకొందని విమర్శించారు. అదే విధంగా వైసీపీ హయాంలో అనేక అభిరుద్ది పనులు మంజూరు చేసి పూర్తి చేశామని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మా పాలక వర్గం మంజూరు పనులను భూమిపూజ పేరిట ఫోటో షూట్ చేసి అరకొరగా ప్రారంభించి వాటిని కూడా అర్ధాంతరంగా అపి వేస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా నాయకులు కానీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు.చివరకు ఎన్ క్యాప్ పనులు కూడా చేయడం లేదన్నారు.అదే విధంగా నగర పాలక సంస్థ లో టౌన్ ప్లానింగ్ విభాగాన్ని అవినీతి మాయం చేశారని,అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నా కళ్ళు మూసుకుని ఉన్నారని ఆరోపించారు.ఏ నిర్మాణం అప్రూవల్ కావాలంటే కూటమి నేతలు చెపితేనే అధికారులు చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో

**అన్ని మున్సిపాలిటీలలో బిపిఎస్**

దరఖాస్తులు వేగవంతంగా పూర్తి చేస్తుంటే ఇక్కడ మాత్రం కూటమి నేతలకో,అధికారులకో బేరం కుదరక బీపీఎస్ పక్రియ ముందుకు వెళ్లడం లేదని ఆయన విమర్శించారు.వైసీపీ హయాంలో అనధికార నిర్మాణాలు లేవని,నేడు నగరంలో ప్రతి సందులోనూ అక్రమ నిర్మాణాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయని,తాము కలెక్టరేట్ కు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు.అదే విధంగా నగర పాలక సంస్థ లో అధికార పార్టీ నేతలు,అధికారులు కలిసిన సీ బిల్లు పేరిట ప్రజా సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారన్నారు.నగర పాలక సంస్థ అవినీతి, అధికారుల నిర్లక్ష్యంగా విధుల నిర్వహణపై కలెక్టర్ దృష్టి సారించాలని ఆయన కోరారు. నగరంలోని ప్రజా సమస్యలపై, కూటమి నేతల అవినీతిపై ప్రజా పక్షాన వైసీపీ ఆధ్వర్యంలో తాము పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.నగర పాలక సంస్థ నిధులతో చేపట్టే పనులకు ఎమ్మెల్యే ఫోటోలు వేసుకోవడం ఆయన విశక్షణకే వదలి వేస్తున్నామన్నారు.సమావేశంలో కార్పొరేటర్లు సైపుల్లా బేగ్,మల్లెమీద నరసింహులు, అనిల్ కుమార్ రెడ్డి, రహంతుల్లా, టీవీ చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడుపు మండి రహదారికి అడ్డుగా
# ముళ్ల కంప వేసిన బాధిత రైతు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ముదిగుబ్బ -పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా కోల్పోయిన భూమికి పరిహారం అంద లేదంటూ బుధవారం బాధిత రైతు సురేష్ జాతీయ రహదారిపై ముళ్ళ కంపవేసి నిరసన వ్యక్తం చేశారు. బాధిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా పట్టణ శివారులో సురేష్ అనే రైతుకు చెందిన సర్వేనెంబర్ 946లో గల అత్యంత విలువైన సుమారు 93 సెంట్లు భూమిని కోల్పోవడం జరిగిందని, భూమికి సంబంధించిన నష్టపరిహారం లో కేవలం 50 సెంట్లు మాత్రమే కొద్దిపాటి పరిహారం అందించడం జరిగిందని, మిగిలిన భూమికి సంబంధించి నేటికీ పరిహారం అందలేదని, ఈ విషయమై స్థానిక అధికారులకు, జిల్లాస్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని, గత్యంతరం లేని స్థితిలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జాతీయ రహదారిపై ముల్లకంపవేసి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పట్టణ శివారులో ప్రస్తుత మార్కెట్ ధరలో ఎకరా భూమి కోటి రూపా యలు పలుకు తుండగా రహదారి నిర్మాణం కోసం సేకరించిన భూమికి కొద్దిపాటి సొమ్ము మాత్రమే పరిహారంగా అందిస్తున్నారంటూ గతంలో బాధిత రైతులు పెద్ద ఎత్తున



ఆందోళనలు సైతం నిర్వహించడం జరిగింది. బాధితులకు న్యాయం చేస్తామంటూ ఉన్నతాధికారులు హామీ ఇవ్వడం జరిగింది. ఉన్న కొద్దిపాటి భూమిని కోల్పోవడంతో జీవనోపాధి కోల్పోవడం జరిగిందని తన జీవనోపాధి కోసం పరిహారం అందించాలని ప్రభుత్వానికి విన్న వించిన ఫలితం లేకుండా పోయిందని తద్వారా తమ కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు బాధిత రైతు తెలిపారు. జాతీయ రహదారిపై రాకపోకల స్తంభించడం తో రెవెన్యూ, పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని రాకపోకలను పునరుద్ధరించారు.

## పీఎంశ్రీ కేంద్ర బృందం పరిశీలకులు
# సచ్చిదానంద విస్తృత పర్యటన..

### డీఈవో ప్రసాద్ బాబుతో కలిసి పలు పాఠశాలలు సందర్శన..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** పీఎం శ్రీ సెంట్రల్ టీం పరిశీలకులు సచిదానంద ప్రసాద్ బుధవారం ఎస్కేయూ దగ్గర ఉన్న సెంట్రల్ స్కూల్,గర్ల్స్ కురుగుంట పాఠశాలను, జవహర్ నవోదయ పాఠశాల లేపాక్షి లను పరిశీలించి పీఎంశ్రీ పథకం కింద చేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముఖా ముఖి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖధికారి ప్రసాద్ బాబు, ఏపీసీ శైలజ, అనంతపురం ఎంఈఓ లు వెంకటస్వామి, సరితా రాణి , సమగ్ర అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# జనసేన నాయకులకు అఖండ స్వాగతం..

### జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ అధ్యక్షతన ఉద్యమి సభ్యత్వ నమోదు ఆత్మీయ సమావేశం



**అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి:** జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు ఆత్మీయ కార్యక్రమాన్ని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అధ్యక్షతన పుట్టపర్తిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త ఒంగోలు అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టీసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ఒంగోలు అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టీసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ కు ఘన స్వాగతం పలికారు. సభకు అధ్యక్షత వహించిన పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. 14 రోజులపాటు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# అనంతపురం నగర పరిసరాల్లో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేయండి

- అసెంబ్లీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి దగ్గుపాటి
- పెరుగుతున్న జనాభాకగుణంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు
- చాలా మంది మహిళలు పని చేద్దామన్నా ఉపాధి లేదన్న దగ్గుపాటి
- టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్న మంత్రి సవిత



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురం నగర పరిసర ప్రాంతాల్లో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేసి మహిళలకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి నగరంలో పరిస్థితుల గురించి సభ దృష్టికి తీసుకెళ్లారు. అర్బన్ నియోజకవర్గంలో ప్రతి ఏటా జనాభా పెరుగుతోందని.. జిల్లాలోని అన్ని ప్రాంతాల వారు వచ్చి ఇక్కడ పిల్లల చదువుల కోసం, జీవనోపాధి, ఇతరత్రా వాటి కోసం స్థిరపడుతున్నారన్నారు. ఈ క్రమంలో మహిళలు చాలా మంది ఇళ్ల వద్ద ఖాళీగా ఉంటున్నారని.. వారికి పని చేయాలన్న ఆశ, అవసరం రెండూ ఉన్నాయన్నారు. మేము ఎన్నికల ప్రచార సమయంలో ప్రజల వద్దకు వెళ్లినప్పుడు చాలా మంది సంక్షేమ పథకాల కంటే ముఖ్యంగా ఉపాధి కల్పించమని అడిగారని గుర్తుచేశారు. చాలా మంది షాపింగ్ మాల్స్, జువెలర్స్ దుకాణాల్లో చాలా తక్కువ వేతనాలకు పని చేస్తున్నారన్నారు. మహిళలు, తక్కువ చదువులకే ఆపేసిన వారు నగరంలో చాలా మంది ఉన్నారని.. ఇలాంటి వారి కోసం టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒక భారీ టెక్స్ టైల్ పార్క్ అనంతపురం నగర పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే.. చాలా మందికి ఉపాధి దొరికే అవకాశం ఉందని.. దానికి అనుబంధంగా మరికొన్ని చిన్న పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. నైపుణ్యం ఆధారిత ఉపాధి ద్వారా ఈ ప్రాంతంలోని యువత, మహిళల సాధికారతకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి మా జిల్లా ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్ కు కూడా విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై చేనేత,జౌళి శాఖ మంత్రి సవిత స్పందించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకుంటామని అనంతపురం పరిసర ప్రాంతాల్లో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు తగిన చర్యలు చేపడుతామన్నారు.





### నూతన వధూవరులను ఆశీర్వదించిన

# ఎమ్మెల్యే సురేంద్రబాబు

### వివాహ వేడుకల్లో ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే సురేంద్రబాబు





కళ్యాణదుర్గం మేజర్ న్యూస్: బ్రహ్మసముద్రం మండలం పాల వెంకటాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు అమర రామ్మోహన్ చౌదరి ఆహ్వానంతో పట్టణంలోని శ్రీనివాస కళ్యాణం మంటపంలో నూతన వధూవరులు భార్గవ్, అలేఖ్య వివాహ రిసెప్ష వేడుకల్లో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులను ఎమ్మెల్యే సురేంద్రబాబు నిండు నూరేళ్లు భగవంతుని దయతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో ప్రజలతో ఎమ్మెల్యే సురేంద్రబాబు మమేకమై రిసెప్షన్ విందు లో ప్రజలతో కలసి భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అవినాష్ చౌదరి, వై పి రమేష్, మోరేపల్లి మల్లికార్జున, రామ్మోహన్ చౌదరి, గోళ్ళ వెంకటేశులు, రాజశేఖర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# చెత్త నిర్వహణ పక్కాగా చేపట్టాలి..

### స్వచ్ఛతకు పాటుపడదాం నగరపాలక సంస్థ సూపరిండెండెంట్ ఇంజనీర్ రాజశేఖర్





**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** స్వచ్ఛతకు పాటుపడదాం అని నగరపాలక సంస్థ సూపరిండెండెంట్ ఇంజనీర్ రాజశేఖర్ పిలుపునిచ్చారు. నర్సింగ్ కళాశాలలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నగర పలక సంస్థ అనంతపురం చెత్త నిర్వహణ పక్కాగా చేపడితే పరిసరాలతో పాటు నగరం పరిశుభ్రంగా ఉంటుందని తద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడవచ్చని నగరపాలక సంస్థ ఎస్ ఈ రాజశేఖర్ అన్నారు. ఎస్సీ రాజశేఖర్ తో పాటు స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ భవానీ కుమార్, ఐ ఈ సి కోఆర్డినేటర్ వెంకటేష్, మెప్మా సిఓ మోనోప్రియ మేడం, పర్యావరణ కార్యదర్శి హనుమంతు వారితో కలసి, ఘన వ్యర్థాల నిర్వహణ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వీరేమి కంపోస్టింగ్ లారెన్స్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రాణాంతక ప్లాస్టిక్ వేస్ట్ నిర్వహణ ఏ విధంగా చేపట్టాలి,ఘన వ్యర్థాల నిర్వహణ, వాడిన నీటి వ్యర్థాల నిర్వహణ పై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు స్వచ్ఛత అనేది మన నుంచే మొదలు కావాలని క్లాస్ రూమ్ లో ఎక్కడైనా హోటల్స్ కి వెళ్లిన మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదన్నారు. డస్ట్ బిన్ లో చెత్తను వేయడంతో పాటు నగరపాలక సంస్థ కార్మికులకు అందజేయాలన్నారు. చెత్త నిర్వహణ పక్కా చేపట్టడం వల్ల నగరం సుందరంగా ఉండటంతో పాటు అందరి ఆరోగ్యం బాగుంటుందన్నరు. ఎప్పుడూ వేరు చేసి వేయడం ఒక అలవాటుగా మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో విజయేశ్వరి దేవి, ప్రిన్సిపల్ బి.అనంతమ, వైస్ ప్రిన్సిపల్ , జి మంజులాదేవి అసిస్టెంట్ ప్రొఫెసర్ అనురాధ లెక్చలర్ శాంతకుమారి లెక్చలర్ ఫ్యాకల్టీ ఏ ఎన్ ఎస్ విద్యార్థులు హాజరయ్యారు.





# కిత్తూరు సైనిక్ స్కూల్

## ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చాటిన

### రఘు సైనిక్ స్కూల్ విద్యార్థులు..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 2 న నిర్వహించిన బెంగళూరు కిత్తూరు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలలో జి. ప్రణవి , సి. దీక్షిత , కె. లస్య , జి. సింధు, వై. చర్వి రెడ్డి , డి. సమీహా , యస్ . యువిక , కె. ఋషి సాహితి , కె. జయనిత్య , డి. విధుషా , యస్. బరషియా , టి. ఝాన్సీ , యం. దర్శిక , పి. జ్ఞానిక, భూమిక రెడ్డి లను రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్లు రాఘవేంద్ర, గురు ప్రసాద్ హృదయపూర్వకంగా అభినందించారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, పాఠశాల ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తూ, వారికి తమ శుభాకాంక్షలను తెలిపారు. రఘు సైనిక్ స్కూల్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉండి, పోటీ పరీక్షలకు నాణ్యమైన శిక్షణ అందిస్తున్నదని వారు తెలిపారు.




# ప్రాణం తీసిన టూవీలర్ కిక్కర్!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం నగర శివారులోని కళ్యాణదుర్గం బైపాస్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కళ్యాణదుర్గం బైపాస్ నుంచి బళ్లారి బైపాస్ వైపు వెళ్తున్న వంశీ (35) ప్రయాణిస్తున్న బైక్ అకస్మాత్తుగా ఆగిపోయింది. దీంతో వాహనం మళ్లీ నడపాలనే ఉద్దేశంతో కిక్కర్ రాడ్‌తో కొట్టే ప్రయత్నం చేశాడు. అయితే కిక్కర్ రాడ్ సరిగా పనిచేయకపోవడంతో సమతుల్యం కోల్పోయి రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న ఐచర్ వాహనం టైర్ కింద పడి వంశీ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనను చూసిన స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ట్రాఫిక్ సీఐ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. సాధారణంగా జరగాల్సిన చిన్న సమస్య కిక్కర్ రాడ్ విఫలమవడం ప్రాణాంతకంగా మారడంపై స్థానికులు, బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు. రోడ్డు ప్రమాదం కాకుండా, కేవలం వాహనం




స్టార్ట్ చేయబోయే క్రమంలో జరిగిన ఘటనలో ప్రాణాలు కోల్పోవడం విధి లిఖితమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క క్షణంలో కుటుంబానికి దూరమైన వంశీ మరణం ఆ ప్రాంతాన్ని విషాదంలో ముంచెత్తింది.